"యెరూషలము యొక్క క్షేమము కొరకు ప్రార్థన చేయుడి." కీర్తన 122:6

బైబిలు గ్రంథ చారిత్రాత్మక ప్రదేశాలకు పవిత్ర యాత్ర
(12 రోజులు)
ఇశ్రాయేలు, పాలస్తీనా, ఈజిప్టు మరియు యొర్దాను దేశాల సందర్శనకు జీవితంలో ఒక గొప్ప సదవకాశము.
ప్రపంచ ప్రఖ్యాత సువార్తికుడు, పరిశుద్ధ బైబిలు గ్రంథ పండితుడు, గత 25 సం॥లుగా బైబిలు దేశములలో పరిశోధనకే పర్యటిస్తూ, ఇశ్రాయేలు ప్రభుత్వ పర్యాటక శాఖ సహృద రాయబారిగా నియమింపబడిన



రెవ. డా॥ కోన శౌరిబాబు గారు, Ph.D. (U.S.A.), D.Min., D.D., G.D.M.S (U.K.)
ఈ పరిశుద్ధ యాత్రలో పాల్గొని ప్రతీ పవిత్ర స్థలము యొక్క చారిత్రాత్మక ఆధారాలు, భూగర్భ శాస్త్ర పరిశోధన అంశాలు, శాస్త్రీయ ఋజువులు, ఆధ్యాత్మిక భావాలు వివరిస్తారు.
Zion, 104/113, Santhome High Road, CHENNAI - 600 028
Tel. : 044-24613187 / 044-65367077 / 044-24620349
Mobile : 094440 18408 / 094443 15016
E-mail : konasbabu@hotmail.com

A Registered Telugu Christian Newspaper
R.N.I. No.: APTEL / 2004 / 13923
Being Circulated Around the World Among Telugu Christians

దశమ వార్షికోత్సవము

# క్రైస్తవ సమాజం
THE CHRISTIAN SOCIETY
సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఎడిటర్ & పబ్లిషర్ : వేపూరి శ్యామ్ సుధాకర్ పేజీలు : 12 సంపుటి : 5 సంచిక : 221-222

## పేపర్ తుక్కుగా మారిన మరిన్ని బైబిళ్ళు
### క్రైస్తవ గుండెల్లో మళ్ళీ గునపాలు



శ్రీకాకుళం/భీమవరం/తాడేపల్లిగూడెం : టన్నుల కొలది మరిన్ని బైబిళ్ళు పేపరు తుక్కుగా పత్రాల్లో చూపి పేపరు మిల్లుకు తరలిస్తున్న తరుణంలో వ్యవహారం బట్టబయలయ్యింది. మొన్న మే నెలలో ఇలాగే లారీల బైబిళ్ళు పేపర్ గుజ్జుగా మార్చిన సంఘటన 'క్రైస్తవ సమాజం' పాఠకుల దృష్టికి తెచ్చిన విషయం తెలిసిందే. ఆ సంఘటన షాక్ నుండి విశ్వాసులు ఇంకా తేరుకోక ముందే నెలరోజులు తిరిగేసరికి మరోమారు ఖరీదైన పవిత్ర బైబిల్ గ్రంథాలు పేపర్ తుక్కుగా తరలించబడడం యావత్ క్రైస్తవ లోకాన్ని కుదిపేసింది. (మిగతా 10లో)

● 'క్రైస్తవ సమాజం' ఎఫెక్ట్

## ఏలూరు సమాధుల తోట కమిటీ అధ్యక్ష, కార్యదర్శుల రాజీనామా
### గౌరవ అధ్యక్షునికి రాజీనామా లేఖలు

ఉదయభాస్కర్.డి, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

ఏలూరు (ప॥గో॥జిల్లా) : గత కొద్ది నెలలుగా 'క్రైస్తవ సమాజం' పత్రికలో ఏలూరు సమాధుల తోట కమిటీ వ్యవహారం వరుస కథనాలతో ప్రచురితమౌతున్న సంగతి పాఠకులకు విధితమతమే. అయితే సమాధుల తోట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎట్టకేలకు రాజీనామా చేసినట్లు తెలిసింది. తరువాత రాజీనామా లేఖలను సమాధుల (మిగతా 5లో)




## బీజేపీ ఎమ్మెల్యేకు ఏడేళ్ళు జైలు
### ఒరిస్సా ఫాస్ట్ ట్రాక్ కోర్టు తీర్పు


మనోజ్ ప్రధాన్

2008 సంవత్సరంలో ఒరిస్సాలోని కొంధమాల్‌లో క్రైస్తవులకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్లలో ఒక క్రైస్తవుని హత్య కేసుకు సంబంధించి జి. ఉదయగిరి బీజేపీ ఎమ్మెల్యే మనోజ్ ప్రధాన్, అతని అనుచరుడు ప్రఫుల్ల మల్లిక్‌లను నేరస్తులుగా పేర్కొంటూ ఒరిస్సా ఫాస్ట్ ట్రాక్ కోర్టు-I తీర్పునిచ్చింది. మనోజ్ ప్రధాన్, అతని అనుచరునికి ఏడేళ్ళు కఠినకారాగార శిక్షతో బాటు చెరొక 6వేల రూపాయిల జరిమానా విధించింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టు-I న్యాయమూర్తి ఎస్.కె. దాస్ జూన్ 29న ఈ తీర్పును వెల్లడించారు. (మిగతా4 లో)

## క్రిస్టియన్ మైనారిటీ స్కాలర్‌షిప్ దరఖాస్తుల స్వీకరణకు
### ఈ నెల 31 వరకు గడువు

క్రైస్తవ విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే స్కాలర్షిప్పులు మరియు బోధన ఫీజుల(ఫీజ్ రీయంబర్స్‌మెంట్) చెల్లింపు పథకాలను ప్రతి క్రైస్తవ విద్యార్థి ఉపయోగించుకోవాలని సంస్థ ప్రకటించింది. 1 నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ, ఎంఫిల్, పి. హెచ్‌డి., మరియు వివిధ ప్రొఫెషనల్ కోర్సులు చేసేవారు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కిందికి వస్తారని తెలిపింది. తల్లిదండ్రులు లేదా సంరక్షకుని వార్షిక ఆదాయం లక్ష రూపాయిల లోపు ఉన్నవారంతా ఈ పథకాలను పొందుకోవడానికి అర్హులని తెలిపింది. అలాగే కన్వీనర్ కోటా ('ఎ' కేటగిరీ) ద్వారా ఆయా వృత్తి విద్యా కోర్సులలో ప్రవేశించిన విద్యార్థులు బోధనా (ట్యూషన్) ఫీజు పొందేందుకు అర్హులౌతారని తెలిపింది.

అదే విధంగా భారత ప్రభుత్వం ఎంపిక చేసిన ఉన్నత ప్రమాణాలు గల విద్యా సంస్థలలో ప్రవేశం పొందిన (మిగతా 4లో)



# ముగిసిన 'యేసే పరిష్కారం' 3000 ఎపిసోడ్‌లు

## ఘనంగా జరిగిన విజయోత్సవ వేడుక

*ఉదయభాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు, ప॥గో॥జిల్లా*

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : దేవుని మహా కృపను బట్టి ఏలూరు సిటీ కేబుల్‌లో అనుదినం ప్రసారం చేయబడుతున్న 'యేసే పరిష్కారం' టివి కార్యక్రమం 2010 జూన్ 23 తేది నాటికి 3000 ఎపిసోడ్‌లు పూర్తి చేసుకుందని కార్యక్రమ నిర్వహకులు, ఉపదేశకులు మరియు 'బిగ్' అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ కారుపాటి శాంతి బరు 21వ తేదిన ప్రారంభించబడిన ఈ కార్యక్రమం దినదిన ప్రవర్ధమానమై నిరాటంకంగా కొనసాగటం దేవుని మహాసంకల్పమేనని శాంతిసాగర్ 'క్రైస్తవ సమాజం'కు తెలిపారు. దేవుని చిత్తమైతే 3333వ ఎపిసోడ్ నాటికి బైబిల్ గ్రంథం మొత్తం వచన ధ్యానం పూర్తవుతుందన్నారు. ఇబ్బడి ముబ్బడిగా ఎక్కడబడితే అక్కడ టి.వి




వేదికపై ఉంచబడిన 4 కేక్‌లను కట్ చేస్తున్న కలెక్టర్ వాణీప్రసాద్, రిటైర్డ్ ఐజి ఆల్ఫ్రెడ్, మాజీ మంత్రి కారుపాటి వివేకానంద, ఆచార్య ఆరార్కే మూర్తి, ఫాదర్ బాల తదితరులు

సాగర్ వివరించారు. జిల్లా ముఖ్య కేంద్రమైన హేలాపురి నగరంలో సిటి కేబుల్ ద్వారా ప్రతీ రోజు రాత్రి 9 :00 నుండి 9:30 వరకు ప్రసారమయ్యే 'యేసే పరిష్కారం' అనే ఈ కార్యక్రమాన్ని గూర్చి ఏలూరు పరిసర ప్రాంతం అనగా సుమారు 10 మండలాల్లో తెలియనివారుండరంటే అతిశయోక్తి కాదు. ఇతర టి.వి ప్రసంగాలకు భిన్నంగా వీరు పరిశుద్ధ గ్రంథంలోని ప్రతీ అధ్యాయాన్ని వచనం వెంబడి వచనం ధ్యానం చేస్తూ వాక్య సారాన్ని అనేక మంది విశ్వాసులకే కాక అన్యులకు కూడా అందించారు. ప్రతీ రాత్రి 9 గంటలయ్యేసరికి నగర వాసులే కాక ఇతర మండలాల ప్రజలు శాంతి సాగర్ కార్యక్రమం కోసం ఆసక్తిగా ఎదురు చూడడం విశేషం. 2001 డిశెం కార్యక్రమాలు పుట్టుకొస్తున్న నేటి దినాల్లో ఇన్నేళ్ళుగా దేవుని వాక్యాన్ని ప్రజలకందించడం దేవుని కృప మాత్రమేనని పాస్టర్ శాంతిసాగర్ అంటారు. కేవలం సిటి ఛానల్‌లో మాత్రమే కాకుండా సుమారు 200 ఎపిసోడ్‌లు దూరదర్శన్, సప్తగిరి, జీ టివి, సంస్కృతి వంటి వివిధ నేషనల్ టెలివిజన్ ప్రసారాలలో కూడా వాక్యం అందించిన ఘనత ఈయనకుంది. కేవలం దేవునిపై విశ్వాసముంచి మాత్రమే ఇన్నేళ్ళుగా ఈ సేవలో సాగిపోతున్నారు.

ప్రతి రోజు టివిలో వాక్య పరిచర్య చేయడం ఎంతో ఆర్థిక వ్యయంతో కూడినదైనప్పటికీ ప్రభువుపై విశ్వాసముంచి ఒడిదుడుకులు తట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిరాటంకంగా నడిపించడంలో కృతకృత్యులయ్యారాయన. ఈ సందర్భంగా జూలై 12వ తేది సాయంత్రం ఏలూరు ఐఎడిపి హాల్‌లో 'బిగ్' అసోసియేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతా స్తుతికూడిక ఏర్పాటు చేయబడింది. ఈ కూడికలో పాల్గొని అనేకమంది ఆయనను అభినందిచారు.

కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. వాణీప్రసాద్ పాస్టర్ శాంతిసాగర్‌ను అభినందిస్తూ ఎవరికైనా ప్రభువు కృప తోడుగావుంటే వారు చేపట్టిన ఏ కార్యక్రమమైనా దిగ్విజయంగా కొనసాగుతుందనడానికి 'యేసే పరిష్కారం' 3000 ఎపిసోడ్సే నిదర్శనమన్నారు. అనంతరం ఆమె నూతన వస్త్రాలతో సాగర్ దంపతులను సత్కరించారు. స్తుతి వర్తమానాన్ని రిటైర్డ్ ఇనెస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి.ఆల్ఫ్రెడ్ (హైదరాబాద్) అందిస్తూ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పులను మారని దేవుని సువార్తను అందించేందుకు ఉపయోగించుకోవాలని, ఈ పరిజ్ఞానమంతా దేవుడిచ్చినదేనని ఆయన అన్నారు. అయితే అది తిరిగి దేవుని పని కొరకు ఉపయోగపడితేనే మానవునికి మేలు జరుగుతుందన్నారు. అనేకమైన శాస్త్రీయ గణాంకాలతో కూడిన సమాచారంతోపాటు వాక్యసందేశాన్నందించారు. పాస్టర్ శాంతిసాగర్ 3000 ఎపిసోడ్‌లను నిరాటంకంగా కొనసాగించడమంటే సామాన్యమైన విషయం కాదని, భవిష్యత్తులో మరిన్ని ఎపిసోడ్‌ల ద్వారా వాక్యమందించడమే కాకుండా, మరింత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సువార్త ప్రకటించే కృపను దేవుడాయనకు ఇవ్వాలని ఆకాంక్షించారు.

మిషన్స్ వర్తమానం అందించడానికి ప్రత్యేకంగా ఆహ్వానించబడిన ప్రఖ్యాత రేడియో, టి.వి. వర్తమానికులు ఆచార్య ఆరార్కే మూర్తి మాట్లాడుతూ చాలా మంది దైవ సేవకులు నేటి దినాల్లో సేవ 'భారభరిత'మైనదనీ దీనికి మీ ఆర్థిక సహకారం కావాలని పదేపదే విశ్వాసులను అర్థించడం అలవాటుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. 'మధుర'మైన దేవుని సేవను భారభరితమనడం బాధాకరమన్నారు. అసలు సేవే దేవుడిచ్చిన గొప్ప భాగ్యమని తలచేవారు నేడు అరుదుగా ఉన్నారన్నారు. ధన వ్యామోహంలో పడితే సేవ భారమైపోతుందని, అలాంటి వ్యామోహంలో చిక్కుకోకుండా పాస్టర్ శాంతిసాగర్ ఇప్పటి వరకు టి.వి ద్వారా నమ్మకమైన పరిచర్య చేశారనీ ఇక ముందుకూడా ఇలాగే కొనసాగితే ఫలభరితమైన సేవ జరుగుతుందన్నారు. ఇలా ఒకే ఛానెల్‌లో ఒక వ్యక్తి అనుదినం వాక్యాన్ని బోధిస్తూ 3000 ఎపిసోడ్స్ పూర్తి చేయడం నాకు తెలిసి ఉన్నంత వరకు ప్రపంచంలోనే ఒక గొప్ప రికార్డన్నారు.

కార్యక్రమంలో పాస్టర్ కారుపాటి శాంతిసాగర్ రచించిన 'ఆదాము- హవ్వ', 'కయీను-హేబెలు', 'నోవహు', 'అబ్రహాము' అనే వర్తమానాల పుస్తకాలను శ్రీమతి వాణీప్రసాద్, ఆల్ఫ్రెడ్, ఆచార్య ఆరార్కే, ఫాదర్ బాల చేతులమీదుగా ఆవిష్కరించారు.

గౌరవ అతిధులుగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు డా॥కారుపాటి వివేకానంద మాట్లాడుతూ తాను హిందూ సాంప్రదాయాల్లో పెరిగినప్పటికీ అనేక పర్యాయాలు పాస్టర్ శాంతి సాగర్ జీవితం తనను ప్రభావితం చేసి క్రైస్తవ్యం వైపు నన్ను ఆకర్షించిందన్నారు. సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజీ కరెస్పాండెంట్ రెవ. ఫాదర్ బాల మాట్లాడుతూ దివంగత బిషప్ తండ్రిగారైన జాన్ ములగాడ ప్రార్థనాపూర్వకంగా ప్రారంభించిన ఈ 'యేసే పరిష్కారం' టి.వి కార్యక్రమం ఇన్ని ఎపిసోడ్‌లు నిరాటంకంగా కొనసాగడం ఎంతో ఆనందాన్ని కలిగించే విషయమని, బిషప్ తండ్రిగారు ఉండి ఉంటే ఎంతో సంతోషించేవారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐబియం డైరెక్టర్ డా॥ వి. దైవాభిమాని, బ్రదర్ ఎన్ఐ సాల్మన్ రాజు, బ్రదర్ జి. జయకర్ రాయ్, స్థానిక సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవ. పి. ఆనందరావు, స్టీవెన్స్ లూథరన్ చర్చి కాపరి రెవ. ఎ. శామ్యూల్‌రాజు, హోలీ ట్రినిటీ సిఎస్ఐ గోల్డెన్ చర్చి పాస్టర్ రెవ. ఆల్బర్ట్ మెగాత్రి, రెవ. కమ్మ రామారావు, ఖమ్మం డీఆర్వో ఇందుపల్లి ప్రకాష్ కుమార్, డా॥కారుపాటి సుదర్శన్(విజయవాడ), ఏలూరు గిడియన్స్ క్యాంప్ లెక్చరర్ బ్రదర్ ఎన్. మదన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలందించారు. కర్మెల్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మరియు శుభవార్త టి.వి. వర్తమానికులు రెవ.టి.ఎబినేజర్ శాస్త్రి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. తొలుత అతిధులను బ్రదర్ పుల్లగూర శ్రీధర్‌బాబు వేదికపైకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రముఖ సువార్త గాయకులు బ్రదర్ యేసుపాదాలు, ఎమ్ రవికుమార్, శ్రీమతి విజయ సుధాకర్ ప్రత్యేక గానాలు ఆలపించగా సహో॥ ప్రేమ్ కుమార్ బృందం సుమధుర సంగీతమందించారు. 'యేసే పరిష్కారం' ప్రొడ్యూసర్ కారుపాటి జెర్మియా స్వామిదాసు ప్రార్థనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆయన ప్రార్థనతోనే ముగిసింది.

భవిష్యత్తులో ఈ కార్యక్రమం ద్వారాను, మరిన్ని ప్రచార మాద్యమాల ద్వారాను పాస్టర్ కారుపాటి శాంతి సాగర్ పరిచర్యలు విస్తరించబడాలని, తద్వారా అనేక ఆత్మలు ప్రభువు కొరకు పట్టబడాలని ప్రార్థన చేద్దాం.

హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్ - కాళీపట్నం నిర్వహించు

# హెర్మోన్ బైబిల్ కాలేజ్



2010-2011 సంవత్సరమునకు అడ్మిషన్లు జరుగుచున్నవి

ప్రత్యేకతలు :

- ట్రైనింగ్ పూర్తయిన అనంతరం విలువైన సర్టిఫికెట్‌తోబాటు స్త్రీలకు ఉచితముగా టైలరింగ్ మిషన్, పురుషులకు సేవా పరిచర్య నిమిత్తం సైకిల్ ఇవ్వబడును.
- కోర్సు కాలంలో హెర్మోన్ చర్చెస్‌లో అనుభవజ్ఞులైన దైవసేవకులచే ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వబడును.
- విజయవంతంగా కోర్సు పూర్తిచేసినవారికి 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్' పరిచర్యలలో అవకాశం కల్పించబడును.
- స్త్రీ, పురుషులకు వేరువేరు హాస్టల్ వసతి కలదు.
- ఉచిత భోజన సదుపాయములు ఇవ్వబడును.
- ప్రతి నెల స్టైఫండ్ రూ.250/- ఇవ్వబడును.
- కోర్సు కాలంలో స్త్రీలకు టైలరింగ్ నేర్పబడును.
- పురుషులకు సంగీత వాయిద్యములు నేర్పబడును.

1 సం॥ము డిప్లొమా కోర్సు : డిప్లొమా ఇన్ థియొలజీ (డి.టిహెచ్)

జూన్ నెల నుండి క్లాసులు ప్రారంభం

విద్యార్హత : 10వ తరగతి పాస్/ఫెయిల్ మరియు ఆపైన చదివినవారు.

వివరములకు :

రెవ. జోసెఫ్‌రాజు కొమానపల్లి B.Sc., B.Th., B.D

ఫౌండర్ & ఛైర్మన్, 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్'
సరిపల్లి (పోస్ట్) - 534 275
నర్సాపురం మండలం, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్. సెల్ : 9959668947

## సమర్పణ గలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

'క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగి యుండుడి' అంటూ అపోస్తులుడైన పౌలు ఫిలిప్పీ సంఘానికి వ్రాసిన మాటల్లోని విస్తారమైన అర్థాన్ని బట్టి తాను కూడా ఏదో ఒక త్యాగపూరితమైన సేవ సమాజానికి చేయాలన్న వాక్యానుసారమైన సంకల్పంతో, విశ్వాసంతో 2001 సంవత్సరంలో కాకినాడ పట్టణంలో పరిచర్యను ప్రారంభించారు సహోదరులు కె.వి.రావు. భౌతికంగా అంధుడైనప్పటికి ఆత్మీయంగా తన ముందున్న దర్శనాన్ని స్పష్టంగా చూడగలిగారు. అందుకే తనలాంటి అంధులకు సహాయపడాలన్న తపనతో అంధులైన బాలబాలికలకు విద్యను బోధిస్తూ దేవునియందు వారిని పెంచుతూ ప్రార్థనాపూర్వకంగా లభించిన కానుకలతో వారికి ఉచితంగా భోజన, వసతి, దుస్తులు, వైద్యం, విద్య, సంగీతం, క్రీడలయందు శిక్షణనిస్తూ వారి మనో వికాసానికి, ఆత్మీయ పునాదికి శత విధాల ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవలే ఈ పరిచర్యను చూసిన అనేక మంది దాతలు ముందుకు వచ్చి 5వందల చ॥గ॥ స్థలమును ఇవ్వడమే కాకుండా ఆ స్థలంలో 70 లక్షల రూపాయిలు ఖర్చు చేసి ఒక భవనాన్ని కూడా నిర్మించి ఇచ్చిన విషయాన్ని 'క్రైస్తవ సమాజం' గత సంచికలో ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసిందే. ఇందు నిమిత్తమై సహో॥ రావు దేవునికి స్తుతులు చెల్లిస్తూ పాఠకులకు మరో విన్నపాన్ని తెలియజేస్తున్నారు.

అదేమిటంటే ఈ సంస్థకు ఆర్థికపరమైన వనరులతోబాటు పరిచర్యచేయు సమర్పణ కలిగిన పరిచారకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు ఇతర పనివారు ఎంతో అవసరమని తెలియజేసారు. ప్రస్తుతము ఇక్కడ అంధ బాలబాలికల మధ్య పనిచేయుటకు ఇష్టపడే ఒక స్వీపర్, ఒక వంట మనిషి, ఇద్దరు బి.ఎ., బి.ఇడి., ఒక కంప్యూటర్ ఆపరేటర్, ఇంటర్, టి.టి.సి కనీస విద్యావంతులైనవారు, ఈ పరిచర్యలో పాల్గొనాలనే అభిరుచి కలిగినవారు ఎవరైనను సంప్రదించవచ్చునని, మిగిలిన వివరాలకు వెంటనే ఈ క్రింది చిరునామాలో సంప్రదించవచ్చునని కె.వి. రావు తెలిపారు.

**చిరునామా : బ్రదర్ కె.వి.రావు,** *గుడ్‌న్యూస్ సర్వీస్ ఫర్ ది బ్లైండ్, గ్రీన్ ఫీల్డ్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ వి.హెచ్., డోర్ నెం. 5-152/సి, పోర్ట్ రోడ్, రేపాక గార్డెన్స్, అచ్చంపేట జంక్షన్, కాకినాడ-5. తూ॥గో॥జిల్లా*

ఫోన్ : 0884-2307909, సెల్ : 9885366599

## కొబ్బరికాయలు కొనబడును, అమ్మబడును

ఆర్ వెంకటేశ్వరరావు (కార్నేలియస్)
విజయలక్ష్మి (రూతమ్మ) కోకోనట్ బిజినెస్
జంగంవారిపేట, 25వ వార్డు, నర్సాపురం, ప॥గో॥జిల్లా
సెల్ : 9390164748

'జీవజలములు' రేడియో పరిచర్యల తెలుగు క్రైస్తవ వెబ్‌సైట్‌ను దర్శించండి : www.jeevajalamulu.hpage.com




# పెద్ద మనుషులు చిన్న మనసులు

మన క్రైస్తవ నాయకుల్లో పెద్దరికపు పోకడలు, పెద్ద తరహా ఆలోచనలు దాదాపు కనుమరుగైపోయాయి. దేవుడిచ్చిన జేష్ఠత్వాన్ని (పెద్దరికం) ఏశావు పొట్టకూటి కోసం తన తమ్ముని వద్ద తాకట్టు పెట్టుకున్న చందంగా మన పెద్దలు ఇహలోక సంపద, పదవులు, ఆదిపత్యాలు ప్రాపకాల కోసం తమకు దేవుడిచ్చిన పెద్దరికాలను (నాయకత్వాలను) నిట్ట నిలువునా తాకట్టు పెట్టుకుంటున్నారు. ఈ ప్రాకులాటల్లో మునిగి క్రైస్తవులుగా కాకపోయినా కనీస విలువలకు కూడా తిలోధకాలిచ్చేస్తున్నారనడంలో సందేహం లేదు.

రాజకీయం సంఘంలో ప్రవేశించిన నాటి నుండి కులతత్త్వం, కుటిలత్వం, ధన, పదవీవ్యామోహాలు మనవారిలో లోతుగా పాతుకుపోయాయి. రాజకీయ నాయకుల దృష్టిలో పడాలన్న కాంక్ష, వారి ద్వారా రాజకీయ లబ్ధిపొందాలన్న దీక్ష, కసి బాగా పెరిగిన వారంతా క్రైస్తవ సమాజాన్ని తమ ఇష్టారాజ్యంగా వాడుకుంటున్నారు. జనాన్ని చూపి రాజకీయ ప్రముఖులను ఆకట్టుకోడానికి అనేక ఎత్తులు జిత్తులు వేశారు, వేస్తున్నారు. చివరికి అనుకున్నది దాదాపు కొందరు సాధించుకోగలిగారు. కాని కేవలం వారి స్వార్థం కోసం మాత్రమే సమాజాన్ని వాడుకుని విసరిపారేశారే తప్ప సమాజానికి పెద్దగా ఒరగబెట్టిందంటూ ఏమీ లేదనే చెప్పాలి. అదీ కాకపోయినా ఇతరులకు మాదిరిగా అన్ని విషయాలలోను వుండి నీతికి నిర్వచనం చెప్పాల్సిన నాయకులు, సమాజంలో పెద్దరికం పోషించి నీతి తప్పుతున్న అనేకులను నీతి మార్గంలో పెట్టాల్సినవారు నీతి మాలిన పనులకు ఒడిగట్టడం కడు బాధాకరం.

ఇటీవ క్రైస్తవ్యం పరువును అన్యులు కాదు మన క్రైస్తవులే నడిరోడ్డుపై తీసిన సంఘటనలే ఎక్కువగా మన రాష్ట్రంలోనే జరగడం మరింత కలచివేస్తున్న విషయం. కనీసం రాజకీయ నాయకులకు ఉన్న సామరస్యం మనవారికి కరువయ్యింది. ఒకరికంటే ఒకరు ముందుండాలనే కాంక్షతో ఒకరినొకరు తీవ్రంగా అణగదొక్కుకునే అవివేకంలో చిక్కుబడి ఉన్నారు.

క్రైస్తవ నాయకులుగా, రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా ఎక్కడికో ఎదిగిపోవాలన్న ఆలోచనలే తప్ప అలాంటి లక్షణాలు మచ్చుకు కూడా కానరావడం లేదు. జనాల్లో కలిసిపోయే తీరు లేదు. వేర్పాటు, డబ్బు ఆధారంగానే వీరి పనులు సాగిపోతుంటాయి. ఎప్పడూ ఓటమి భయంతో ఉంటూ నియంతృత్వ పోకడలు ప్రతి అడుగులోను ప్రస్ఫుటమయ్యే మనవారు భవిష్యత్తులో రాజకీయంగా ఎలా ఎదగగలరో అర్థంకావడం లేదు. ఇక పత్రికలతో మనవారు మెలిగే విషయానికొస్తే రాజకీయ నాయకులే నయమనిపిస్తుంది. ప్రతి పత్రికను ఎంతో గౌరవిస్తారు. ఒక వేళ విబేధాలున్నా అన్ని పత్రికలకు వారి వార్తలు అందేలా చూస్తారు. తప్ప చీప్‌గా ప్రవర్తించరు. కాని వేళ్లమీద లెక్క పెట్టగల క్రైస్తవ వార్తా పత్రికలను గౌరవించకుండా సెక్యులర్ పత్రికలకు మాత్రమే స్పందించే వీరి తీరు చూస్తే వీరి ఆలోచనా విధానం ఇట్టే ఎవరికైనా అర్థమైపోతుంది. తమ సమాజాన్ని గౌరవించుకోనంత మూర్ఖులు బహుశా భూమ్మీద ఎవరూ ఉండరనుకుంటాను. అది మన నాయకులకే చెల్లింది. ఇటీవలి కాలంలో క్రైస్తవ లోకాన్ని కుదిపేసిన పేపర్ మిల్లు బాయిలర్‌లో బైబిళ్ళు నుజ్జు నుజ్జు అవుతున్న సంఘటనను 'క్రైస్తవ సమాజం' పత్రిక ఏనాడో పతాక శీర్షికన వెలుగులోకి తెస్తే కళ్ళు పెద్దవి చేసుకొని చదివిన ఈ నాయకులు తమకేమీ తెలియనట్టు నటించారు. కాని, అది ప్రచురించిన నెలన్నర తరువాత మరలా అదే విధమైన సంఘటన 'సాక్షి' దినపత్రికలో వచ్చీ రాగానే ఎంతటి స్పందనో మనకు తెలిసిందే. అదే విధంగా అనిల్ కుమార్ పై ప్రసార మాధ్యమాల్లో గనుల కుంభకోణం అభియోగంతో వార్తా కథనాలొచ్చేసరికి మన నాయకులు క్షణాల్లో స్పందించిన తీరు చూస్తే వీళ్ళ నాయకత్వాలూ, వీళ్ళ ఐక్య సహవాసాలు వీళ్ళ స్వార్థాలకు, గొప్పోళ్ళ కొమ్ము కాయడానికి తప్ప. పేద క్రైస్తవులకు, దేవుని నీతి స్థాపనకు కాదనేది తేటతెల్లమవుతోంది. 'క్రైస్తవ సమాజం' సమాజాన్ని మేలుకొల్పే ప్రతి ప్రయత్నం వీళ్ళకు చిర్రెత్తించే విషయమే. అందుకే వీళ్ళంతా మన 'క్రైస్తవ సమాజం' పత్రికను పెద్దగా లెక్క చెయ్యనట్టు నటిస్తారు. మరి కాకపోతే పేపర్ మిల్లుకు బైబిళ్ళు తరలిస్తున్న వ్యవహారం తాటికాయంత అక్షరాలతో ప్రచురిస్తే మన నాయకులకు తెలిసి కూడా స్పందించలేదు. అప్పడే స్పందించి ఉంటే మరికొన్ని టన్నుల బైబిళ్ళు చెత్త కాగితాలుగా మారేవి కావు. కాని అలా ఎప్పడు బడితే అప్పడు స్పందించేస్తే తమకు రావలసిన గుర్తింపు పత్రిక కొచ్చేస్తుదేమోనన్న సంకుచిత బుద్ధితో మిన్నకుండిపోయి ఉంటారన్న అభిప్రాయం సామాన్య విశ్వాసులలో ఉంది.

అది సరే ఇప్పడైనా ఈ వ్యవహారంలో ముక్కు సూటిగా వ్యవహరించిన పాపాన పోలేదు. కుల ప్రాతిపదికన నేరస్తులను తప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగినట్టు సమాచారం. ఏ దేవుడైతే తమను ఆశీర్వదించి ఇంతటివాళ్ళను చేసాడో ఆ దేవుని వాక్యమైన బైబిలు గ్రంథాలను పేపరు తుక్కుగా మార్చి క్రైస్తవ లోకానికి తలవంపులు తెచ్చినవారిని కులాల ఆధారంగా తప్పించే ప్రయత్నాలు చేస్తున్నారంటే. దేవుడి కంటే కులానికి ఎంత పెద్ద పీఠ వేశారో, క్రైస్తవ సంఘంలో కులం వేర్లు ఎంత లోతుగా పాతుకుపోయాయో అర్థమౌతోంది. క్రీస్తులో అంటుగట్టబడినవాడు బహుగా ఫలిస్తాడని యోహాను సువార్త 15వ అధ్యాయం చెపుతూ ఉంటే మనవారు కులాల్లోకి బలంగా అంటుగట్టబడుతున్నారు. ఇక అలాంటివారి ఫలాలు ఎలా ఉంటాయో వేరే చెప్పనక్కరలేదు. ఇలాంటి నాయకత్వాలను లెక్క చెయ్యకపోవడమే శ్రేష్టమైన పని. ఇటువంటి గ్రుడ్డి నాయకులను, బోధకులను వెంబడిస్తే జరిగేదేమిలటో ప్రభువు ఎంతో స్పష్టంగా తెలియజేశారు. కనుక క్రైస్తవ సంఘమా జాగ్రత్త.




**ఇరాక్ :** కేవలం క్రైస్తవుడైనందుకు బెహ్నమ్ సబ్తి (54) ను బాంబుతో పేల్చి చంపారు. ఈయనకు భార్య, ముగ్గురు పిల్లలు. వారి ఆదరణ కొరకు, ఇరాక్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడుల కొరకు ప్రార్థిందాం. ఇరాక్ జనాభా సుమారు 28 కోట్లు. క్రైస్తవుల శాతం కేవలం 3 శాతం. జాతీయ స్థాయిలో హింస కొన్ని నెలలుగా తగ్గు ముఖం పట్టినప్పటికీ ఇక్కడి క్రైస్తవులు, ఇతర మతాలకు చెందినవారిని గురిగా చేసుకునే దాడులు జరుగుతున్నాయని అధికార వర్గాలు చెపుతున్నాయి.

**నైజీరియా :** ఉత్తర నైజీరియాలో క్రైస్తవులపై చెలరేగిన హింసాకాండలో సుమారు 500 మంది ప్రాణాలు వదిలారు. ఇటీవల జరిగిన దాడుల్లో సుమారు 70 చర్చిలు మతోన్మాద మంటలకు కాలి బూడిదయ్యాయి. ఇంకా హింసాగ్ని సెగలుగక్కుతూనే ఉండగా అక్టోబరు 1వ తేదిన నైజీరియా తన 50వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోబోతోంది. ఇక్కడ శాంతియుత వాతావరణం కొరకు, మరణించిన క్రైస్తవవుల కుటుంబాల ఆదరణ కొరకు, విశ్వాసులకు మనోధైర్యం కొరకు ప్రార్థిద్దాం.

**ఇండియా :** కర్ణాటక, ఒరిస్సా, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో క్రైస్తవులపై ఎన్నో దాడులు జరుగుతున్నాయి. మతోన్మాదుల మనస్సులు మారి హింసకు స్వస్థి పలుకునట్లు ప్రార్థిద్దాం.

## దిగ్విజయంగా తన మొదటి యాత్రను ముగించుకున్న 'గిడియన్ టూర్స్ అండ్ ట్రావెల్స్'


యెరూషలేములో రెవ. ఫిన్నీ సామ్యెల్

ఎక్కడా రాజీపడకుండా ఏ ఒక్క టూరిస్టుకు ఇబ్బంది కలగకుండా 'గిడియన్ టూర్స్ & ట్రావెల్స్', మచిలీపట్నం వారు దిగ్విజయంగా తమ మొట్టమొదటి ఇశ్రాయేలు యాత్రను ముగించుకున్నారని యాత్ర బృందంలో ఒకరైన రెవ. ఎ.ఫిన్నీ సామ్యెల్ తెలిపారు. మొదటి బృదంలో తాము ఉండడం ఎంతో సంతోషంగా ఉందని, ఇశ్రాయేలు, పాలస్తీనా జోర్డాన్ లలో యేసు సంచరించిన ప్రతి ప్రదేశాన్ని తాము 11 రోజులపాటు సందర్శించి రావడం ఎంతో భాగ్యంగా భావిస్తున్నామన్నారు. సుమారు 75 వేల రూపాయిల వ్యవయంతో జోర్డాన్, పాలస్తీనా, ఇశ్రాయేల్, కైరో దేశాలను సందర్శించామన్నారు.

## మహిమకరంగా జరిగిన 'క్రీస్తుతో కృష్ణా జిల్లా' సువార్త దండయాత్ర

కృష్ణా జిల్లా విజయవాడ కేంద్రంగా చుట్టు ప్రక్కల సుమారు 35 సువార్త అందని ప్రాంతాలలో 5 రోజుల పాటు 'క్రీస్తుతో కృష్ణా జిల్లా' సువార్త దండయాత్ర దేవునికి మహిమకరంగా జరిగింది. పగటిపూట వీధులలో సువార్త గీతాలు ఆలపిస్తూ, సువార్త ప్రకటించి, కరపత్రాలు పంచి, రాత్రిపూట మే 4 నుండి 8 వరకు ఐదు రోజులు ఐదు ప్రదేశాల్లో సువార్త సభలు నిర్వహించారు. సుమారు 35 మంది ఈ సువార్త బృందంలో ఉండగా విజయవాడ, న్యూ అయోధ్య నగర్ 'గాస్పల్ హాలు క్రిస్టియన్ అసెంబ్లీ' సంఘ కాపరి డా॥ పి.విల్సన్, ప॥గో॥జిల్లా॥ తణుకు 'ఇమ్మానుయేలు జి.డి.యం ప్రార్థనా మందిరం' నుండి సువార్తికులు సిహెచ్ ఎలీషా, ఇదే జిల్లా పెనుగొండ 'బేతేలు జిడియం చర్చి' నుండి సహో॥ టి.ఐజక్ ఈ బృందానికి నాయకత్వం వహించారు. న్యూ అయోధ్య నగర్ 'గాస్పెల్ హాల్ క్రిస్టియన్ అసెంబ్లీ' యౌవనస్తులు,



పెద్దలు సహాయ సహకారాలందించగా, స్త్రీలు ఉపవాస ప్రార్థనలు చేశారు. అనేక మంది ప్రభువును అంగీకరించారు.

## పేపరు మిల్లుకు బైబిళ్ళ తరలింపుపై వివిధ ప్రాంతాలలో నిరసనలు

శ్రీకాకుళం జిల్లా రేగడి మండలంలోని కేవీఆర్ పేపరు మిల్లుకు బైబిల్స్ మరియు క్రైస్తవ సాహిత్యాన్ని తరలిస్తున్న సంఘటన జూన్ మాసంలో మరో మారు వెలుగు చూడడంతో పలు చోట్ల నిరసనలు వెల్లువెత్తాయి. కారకులైనవారిని వెంటనే శిక్షించాలంటూ సంబంధిత అధికార్లకు వినతి పత్రాలను అందజేశారు. ప॥గో॥జిల్లా భీమవరంలో రెవ. డా॥ గంటా సుమంత్ కుమార్, బ్రదర్ మేడిది జాన్సన్ విడివిడిగా నిరసన ప్రదర్శనలు చేశారు. అలాగే శ్రీకాకుళం జిలాలోని పలు చోట్ల రెవ. డిఎస్‌విఎస్ కుమార్, బ్రదర్ గంజి యోబుల ఆధ్వర్యంలో క్రైస్తవ సంఘాలు నిరసన తెలిపాయి. తెలుగు క్రైస్తవులకు పుట్టినిల్లులాంటి పశ్చిమగోదావరి నుండి ఈ విధమైన కార్యకలాపాలు సాగడం విచారకరమని అనేక మంది క్రైస్తవ నాయకులు దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు.


దోషులను శిక్షించాలంటూ డిఎస్‌విఎస్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు బైఠాయించిన క్రైస్తవులు


ఎమ్మార్వోకు వినతి పత్రం అందిస్తున్న డా॥ సుమంత్


శ్రీకాకుళంలో రాస్తా రోకో నిర్వహించిన క్రైస్తవ సంఘాలు

ప॥గో॥జిల్లా భీమవరంలో గంటా సుమంత్ ఆధ్వర్యంలో నిరసన


# వేదాంత విద్యను అభ్యసించాలనుకునేవారూ! తస్మాత్ జాగ్రత్త!!

ప్రభువు పిలుపుకు లోబడి సేవకు సమర్పించుకొని వేదాంత విద్యను అభ్యసించాలనుకునేవారు కొంచెం జాగ్రత్తగా మీరు చదివే శిక్షణా సంస్థను ఎంపిక చేసుకోండి. పుట్టగొడుగుల్లా నేడు ఎన్నో బైబిల్ కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. ఎటువంటి అనుభవం లేనివారు కనీసం మందిరం కూడాలేని సేవకులు చాలా మంది బైబిల్ తరగతులు, బైబిల్ కరెస్పాండెంట్ కోర్సులు, వొకేషనల్ బైబిల్ కాలేజీలు, ఎటువంటి విద్యార్హతలు లేకపోయినా, బైబిల్ చదవడం వస్తే చాలు తమ వద్ద బి.టిహెచ్., బి.డి., చదివే అవకాశం ఉందంటూ ప్రకటనలిచ్చేవారి విషయంలో జాగ్రత్త వహించాలి. గుర్తింపు పొందిన కళాశాలల్లో మాత్రమే వేదాంత విద్యను అభ్యసించండి. క్రైస్తవ యువతీ యువకులకు గొప్ప అవకాశం. బి.టిహెచ్., బి.డి., ఇంటి వద్ద ఉంటే వచ్చేస్తుంది అని చెప్పే వారి మాటలు నమ్మకండి. నేటి దినాల్లో ఫ్యాషన్‌గా ఈ బైబిల్ కోర్సులు తయారయ్యాయి. బైబిల్‌నందు ఎలాంటి అనుభవం లేనివారు సహితం బైబిల్ కరెస్పాండెంట్ కోర్సును నిర్వహించి అమాయక విద్యార్థుల వద్ద డబ్బు దండుకుంటున్నారు. వీరందరి విషయంలో అప్రమత్తంగా ఉందాం.

# బీజేపీ ఎమ్మెల్యేకు ఏడేళ్ళు జైలు

***(1వ పేజీ తరువాయి)*** న్యాయ మూర్తి తీర్పు చెప్పిన కొద్ది గంటల్లోనే వీరిని జైలుకు తరలించారు.

2008 ఆగష్టు 27వ తేదిన బారేపంగ అనే గ్రామానికి చెందిన పాత్రిఖిట్ డిగాల్ అనే క్రైస్తవుని హత్య కేసులో వీరు ప్రధాన నిందితులు. ప్రమాదకర మారణాయుదాలతో తీవ్రంగా గాయపరచడం, మారణకాండ సృష్టించడం, చట్ట వ్యతిరేక సమావేశాలు నిర్వహించడంతో 326,147,149 సెక్షన్‌ల క్రింద ప్రధాన్‌పై కేసు నమోదయ్యింది. అదేవిధంగా అంతకు ముందు ప్రధాన్‌పై 302 సెక్షన్ కింద కేసు నమోదై ఉంది. 2008 ఆగష్టు 23 న మావోయిస్టులచే హత్య చేయబడిన స్వామి లక్ష్మణానంద సరస్వతికి ప్రధాన్ ప్రధాన శిష్యుడు. ప్రధాన్ పై మొత్తం 14 కేసులండగా 6 కేసుల నుండి విముక్తి లభించింది. ఇంకా ఏడు కేసులు కోర్టులో నడుస్తున్నాయి. 2008 లో అరెస్టయిన ప్రధాన్ బెర్హంపూర్ జైలు నుండే ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాడు. 2009లో బెయిల్ పై బయటికొచ్చి అసెంబ్లీలో సమావేశాలకు కూడా హాజరవుతున్నాడు.

అయితే ప్రస్తుత తీర్పుతో ప్రధాన్ తరపు న్యాయవాది బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది.

ప్రధాన్ అతని అనుచరులు సాక్షులను బెదిరిస్తూ తనపై ఉన్న కేసులను రూపుమాపుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలందాయి. కనుక ఒరిస్సా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి క్రైస్తవులకు తగిన రక్షణ కల్పించాలని, సాక్షులపై బెదిరింపులకు పాల్పడుతున్నవారిపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చెయ్యవలసిన అవసరం ఎంతైనావుంది. అన్నిటికీ మించి దేవదేవుని సన్నిధిలో మోకరిల్లి ప్రార్థించాల్సిన భారం మనపై ఎంతో ఉంది.


మీ ప్రాంతంలో 'క్రైస్తవ సమాజం' పత్రికను పరిచయం చెయ్యాలనుకుంటున్నారా? అయితే వెంటనే సంప్రదించండి

11-6-26/1, గాంధీనగర్-2
నర్సాపురం - 534 275
సెల్ : 9963069484



మరనాత వేదపాఠశాల - విజయవాడ
Member-Asia Theological Association
Estd 1984


గుర్నపల్లి మోజెస్ చౌదరి గారు
వ్యవస్థాపక అధ్యక్షులు



COME WITH A VISION - GO WITH A MISSION - సమర్పణతో రండి - సిద్ధపాటుతో వెళ్ళండి

| కోర్సులు | కాలపరిమితి | విద్యార్హతలు | బోధనాభాష |
|---|---|---|---|
| B.Th | 3 సంవత్సరములు | ఇంటర్ పాస్ | తెలుగు |
| D.B.S. | 2 సంవత్సరములు | 10 పాసైన వారికి | తెలుగు |
| C.B.S. | 2 సంవత్సరములు | 10 లోపు వారికి | తెలుగు |

వ్యక్తిగత శ్రద్ధ, సహకారము, సిద్ధాంత మరియు ఆచరణాత్మక సబ్జెక్టుల సమన్వయము.
విద్యార్థినీ విద్యార్థులకు, వివాహితులకు ప్రత్యేక వసతి
కంప్యూటర్, సంగీతములో ప్రత్యేక బోధన.
శారీరక మానసిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి సమతూకమైన సమయ విభజన.
శిక్షణానంతరం సేవచేయుటకు సలహా సహకారాలు అందించబడును.

మరనాత వేసవి వేద శిబిరం
ఏప్రిల్ 5 నుండి మే 15 వరకు
సోమ - శుక్ర
ఉ॥ 9 గం॥ - 1గం॥
శిక్షణానంతరం సర్టిఫికెట్ ఇవ్వబడును

అప్లికేషన్ చేరవలసిన ఆఖరుతేది 2010 జూన్ 5

ఏదేని వేదపాఠశాలలో 2సం॥ చదివిన వారికి B.Th.3వ సం॥లో ప్రవేశం కలదు.

డైరెక్టర్, మరనాత వేదపాఠశాల, విజయలక్ష్మి కాలని,
డోర్ నెం. 54-1-7/22, మహానాడు రోడ్, విజయవాడ - 7
ఫోన్ : 0866 - 2540898, 2542439, 98854 11521


# బైబిల్ చిత్రాలు



ప్రముఖ అంతర్జాతీయ చిత్రకారుడు ఉదయ్ కుంచెనుండి ఉదయించిన బైబిల్ చారిత్రక చిత్రాలను పాఠకులకం దించే ప్రత్యేక శీర్షిక 'బైబిల్ చిత్రాలు' వచ్చే సంచిక నుండి ప్రారంభం!

ఇశ్రాయేలీయుల చరిత్రలోని ప్రముఖ సంఘటనలను కళ్ళకు కట్టే అద్భుత చిత్రాలు వాక్య సారాన్ని సులువుగా గుర్తుంచుకునేందుకు దోహదపడతాయి.

ఇటీవలికాలంలో తీవ్ర అనారోగ్యంతో శారీరకంగా తీవ్ర బలహీనతకు గురై ఆసుపత్రిలో చికిత్సపొంది ఇప్పుడిప్పుడే కోల్కుంటున్నారు డా॥ మార్లపూడి ఉదయ కుమార్. అయినా ప్రభువు కోసం ఏదో చెయ్యాలన్న తపనతో దేవుడు తనకిచ్చిన అపూర్వమైన తలాంతును ఆయన మహిమార్థం వాడాలనే ఉద్దేశ్యంతో 'క్రైస్తవ సమాజం' పాఠకులకు ఓ కళాత్మక కానుకగా తన కుంచెను మలచి వర్ణ చిత్రాల శీర్షికగా అందిస్తున్నారు.

వచ్చే సంచికలో కలుద్దాం - సం.

# ఘనంగా జరిగిన ఒన్ డే యూత్ రిట్రీట్

పాస్టర్ పులి ప్రకాశ్, శంఖవరం, తూ॥గో॥జిల్లా

**అన్నవరం** (తూ॥గో॥జిల్లా) : ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో ఒక రోజు యూత్ రిట్రీట్ జూన్ 8వ తేదిన ఘనంగా జరిగింది. చుట్టుప్రక్కల ఊళ్ళ నుండి సుమారు 14 సంఘాల నుండి 200 మంది యౌవనస్తులు పాల్గొన్నారు. రెవ. మణికుమార్(విశాఖ) మాట్లాడుతూ యూత్ మంచి కలలు కనాలని, మంచి గురి కలిగి ఉంటూ సంఘంలో, సమాజంలో ఫలించే కొమ్మలుగా ఉండాలని ప్రభోదించారు. స్థానిక సంఘ కాపరి రెవ. సిహెచ్ ప్రకాష్ మాట్లాడుతూ యౌవనస్తులు 'పాజిటివ్ థింకింగ్' కలిగివుండి, సంపూర్ణ ఐక్యత కలిగి అభివృద్ధి కొరకు కృషి చేయాలని చెప్పారు. తమ సంఘంలో సుమారుగా 35 మంది యూత్ సభ్యులు ఎంతో ఆత్మీయంగా ఉన్నారని, సంఘ క్షేమాభివృద్ధి కొరకు చాలా తీవ్రంగా కృషిచేస్తున్నారని చెప్పారు. యూత్ ప్రెసిడెంట్ జి.అంబేద్కర్, కన్వీనర్ టి. కొండబాబు మాట్లాడుతూ ఈ ఖర్చంతా యౌవనస్తులే భరించారని చెప్పారు. భోజనాల అనంతరం పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు, సోలో సాంగ్స్, క్విజ్ నిర్వహించారు. యూత్ కో ఆర్డినేటర్ సీకోలు నాని బాబు మాట్లాడుతూ తమ యౌవనస్తులు ఒకప్పుడు బైబిలు కార్యక్రమాలలో, క్విజ్‌లలో వెనుకబడి ఉండేవారు.



ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి యూత్ సభ్యులు

కాని గత 5 సంవత్సరాలుగా అనేక చోట్ల ప్రధమ బహుమతులు సాధించామని, దానికి కారణం స్థానిక కాపరి రెవ. సిహెచ్ ప్రకాష్ ప్రోత్సాహమేనన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు పాస్టరమ్మ శ్రీమతి సులేఖ అందించారు. రెండవదిగా హంసవరం పాస్టర్ రెవ. చిత్రసేన్ లిమ్మ మిగిలిన బహుమతులు అందజేశారు. ఈ యూత్ ఫెస్టివల్‌లో టి. శ్రీను, సుభద్ర, అపరంజిని, సిద్ధార్థ, ఆర్. ప్రసాద్, రమణ మొదలగువారు పాల్గొని జయకరంగా ముగించారు.

# క్రిస్టియన్ మైనారిటీ స్కాలర్‌షిప్ దరఖాస్తుల స్వీకరణకు

***(1వ పేజీ తరువాయి)*** విద్యార్థులు భారత ప్రభుత్వం మెరిట్ ఆధారంగా చెల్లించే 'మెరిట్ కమ్ మీన్స్' పథకానికి అర్హులు. వీరి తల్లిదండ్రుల వార్షికాదాయం 2లక్షల 50 వేలు మించరాదు. ఈ స్కాలర్ షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవలసిన ఆఖరు తేది 31-07-2010.

www.christianminorities.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులను పొందుకోవచ్చును. ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. లేదా జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి లేదా ఇ.డి. లేదా డిస్ట్రిక్ట్ మేనేజర్ వద్ద పొందవచ్చును.

**అప్లికేషన్‌తో జతచేయవలసినవి :**

భారత ప్రభుత్వం ద్వారా స్కాలర్షిప్ పొందుటకు విద్యార్థులు తమ ముందు తరగతి లేదా సంవత్సరమునందు 50 శాతం మార్కులు పొందిన మార్కు లిస్ట్. విద్యార్థి పేరున ఆన్‌లైన్ బ్యాంక్ అకౌంట్. తహసిల్ ద్వారా పొందిన కమ్యూనిటీ/ మతము (క్రిస్టియన్) మరియు ఆదాయ ధృవ పత్రము. రేషన్ కార్డు తదితర జిరాక్స్ కాపీలు.

**ఆయా జిల్లా కేంద్రాలలో ఉన్న ఎ.పి. స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఆఫీసుల అడ్రస్‌లు**

ఆదిలాబాద్ : సోషల్ వెల్ఫేర్ కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు ఎదురుగా
అనంతపూర్ : సయిఫుల్లా కాంప్లెక్స్, ఓల్డ్ టౌన్ గాంధీ బజార్
చిత్తూరు : కలెక్టరేట్ ప్రాంగణము.
కడప : ఎ-బ్లాక్, పాత గవర్నమెంట్ ఆసుపత్రి, (రిమ్స్)
గుంటూరు : కలెక్టరేట్ ప్రాంగణము.
హైదరాబాద్ : 6వ అంతస్తు, హజ్ హౌస్, పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా, నాంపల్లి.
కృష్ణా జిల్లా : స్టేట్ గెస్ట్ హౌస్,గోపాల్‌రెడ్డి వీధి, విజయవాడ
కర్నూలు : పొదుపు భవనం ప్రక్కన, కలెక్టరేట్.
మహబూబ్‌నగర్ : రెవెన్యూ మీటింగ్ హాలు ప్రక్కన, కలెక్టరేట్ ప్రాంగణము.
మెదక్ : ఇ-సేవ ఎదురుగా, శాంతినగర్, సంగారెడ్డి
నిజామాబాద్ : ఇక్బాల్ కాంపెక్స్, అహ్మది బజార్.
రంగారెడ్డి : స్వార్తి బిల్డింగ్స్, రంగారెడ్డి కలెక్టరేట్, లక్డికాపూల్
తూర్పుగోదావరి : పద్మ టవర్స్, రామారావుపేట వద్ద, ప్రకాశం వీధి, కాకినాడ.
కరీంనగర్ : రూమ్ నెం.: 204, కలెక్టరేట్.
ఖమ్మం : ఇం.నెం.:1-7-52,డిఆర్వో, ఎస్‌బిహెచ్ మెయిన్ బ్రాంచి ఎదురుగా, జుబిలీపుర
నల్గొండ : బి-బ్లాక్, 1వ అంతస్తు, కలెక్టరేట్.
నెల్లూరు : 24/158, బ్రహ్మానందపురం, వొమెన్స్ పాలిటెక్నిక్ బస్‌స్టాపు ఎదురుగా, దర్గామిట్ట.
ప్రకాశం : 5-9-22,18వ వార్డు, కామశెట్టిరోడ్, సంతపేట రోడ్, ఒంగోలు.
విజయనగరం : కలెక్టరేట్ ప్రాంగణము.
విశాఖపట్నం : 39-14-35/2, మాధవధార
వరంగల్ : ప్రగతి భవన్, కలెక్టరేట్, మనుమకొండ.
పశ్చిమగోదావరి : సెట్‌వెల్ ఆఫీస్ బిల్డింగ్, కలెక్టరేట్.
శ్రీకాకుళం : పి.డి. డిఆర్‌డిఎ, కలెక్టరేట్.

తెలుగులో అనుదిన బైబిల్ ధ్యానాల కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# బెరాకా ప్రార్థనా మందిర ప్రతిష్ఠారాధన

కె. జోసెఫ్ స్టీఫెన్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

**పాలకొల్లు** (ప॥గో॥జిల్లా) : స్థానిక మండలం చింత పర్రు గ్రామంలో బెరాకా ప్రార్థనా మందిరం ప్రతిష్ఠించ బడింది. సంఘకాపరి బ్రదర్ భావన బాబ్జి ఆధ్వర్యంలో పాస్టర్ ఎన్. జాన్ వెస్లీ(వేములూరు) అధ్యక్షతన దేవుని మహిమార్థమై జరిగింది. స్థానిక సంఘ పరిచర్యాభివృద్ధికి ప్రారంభం నుండి విశేష ఆధ్యాత్మిక సహకారిగా ఉన్న దైవ సేవకులు బ్రదర్ గూడూరి కాలేబు (శివదేవుని చిక్కాల) ప్రార్థనాపూర్వకంగా రిబ్బన్ కత్తిరించి ప్రతిష్ఠించారు.



ప్రముఖ రేడియో& టివి వర్తమానికులు మరియు 'యేసు అనుచరులు' వ్యవస్థాపకులు రెవ. డా॥ పి. జోషి హగ్గయి 2:4-9 వచనాల ద్వారా ప్రత్యేక సందేశాన్నందించారు.

1996లో చింతపర్రు గ్రామంలో కొద్ది మందితో ప్రారంభించబడిన బెరాకా మందిరం దిన దినాభివృద్ధి చెందుతోంది. 2005 జూలై 5న మీకా 7:11 వాగ్దానం ఆధారంగా మందిర నిర్మాణం ప్రారంభించారు. స్థానిక విశ్వాసులు ఇతర సంఘాలకు చెందిన విశ్వాసులు తమ వంతు ప్రార్థనా సహాయ సహకారాలందించారు. ఇంకా ఈ ప్రతిష్ఠారాధనలో సహో॥ డేవిడ్ క్రిస్టాఫర్, యం. సాల్మన్‌రాజు, ఎ. శ్రీపాల్, ప్రసాదరావు, తదితర సేవకులు ప్రార్థనల్లో పాలివారయ్యారు. అనంతరం ప్రేమ విందు జరిగింది. బ్రదర్ బాబ్జి పరిచర్యల అభివృద్ధి కొరకు ప్రార్థిద్దాం.

# పాస్టర్స్ సెమినార్‌లో పీటర్ ప్రసాద్ మరో మోసం

బ్రదర్ రత్నం ఫ్రాన్సిస్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం' విజయవాడ

**విజయవాడ** (కృష్ణాజిల్లా) : పాస్టర్ కె. పీటర్ ప్రసాద్ మోసాల పుట్ట. అబద్ధాలాడడంలో దిట్ట అని విజయవాడ, దాని చుట్టు ప్రక్కల ప్రాంతాల సేవకులందరికీ సుపరిచితమయ్యాడు. 2010 జూన్ 29 మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 3 గం॥ల వరకు సింగ్‌నగర్ డాబా కొట్ల సెంటర్ దేవుని సాక్షి మందిరంలో సదస్సులో పాల్గొనే సేవకులు రూ. 10/- కట్టి తమ పేరు నమోదు చెయ్యించుకొమ్మన్నారు.

కట్‌చేస్తే... 11:30 గం॥లకు నర్సాపురం నుండి 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్' ఛైర్మన్ రెవ. జోసెఫ్ రాజు కొమానపల్లి, డైరెక్టర్ శ్రీమతి స్వర్ణగీత జోసెఫ్ ముఖ్య ప్రసంగికులుగా పాల్గొని ఆత్మపూర్ణులై। కొరింధీ 1:26-29, అపో॥కార్య. 9:15, ।తిమోతి 6:10-12 వచనాలను ఉదహరించి అద్భుతమైన ప్రత్యేక వర్తమానాలందించారు. తాము సేవ చేసే ప్రాంతం సముద్ర తీరమని తొంభై శాతం మత్స్యకారులు నివశించే ప్రదేశమని తెలిపారు.

ఇక్కడి వరకు అంతా దీవెనకరంగానే జరిగింది. మంచిది. వేదికనలంకరించినవారిలో రెవ. యం.ఐజక్ ఇశ్రాయేలు, సాబ్‌జాన్, రత్నం ఫ్రాన్సిస్, కె.డేనియల్, టి.ఫ్రాన్సిస్, అబ్రహాం లింకన్, జె. ఆంద్రేయ తదితరులున్నారు. వందమంది కాదుగాని మొత్త 60 మంది హాజరయ్యారు.

- మధ్యలో 11 గం॥లకు అందరికీ టీ బ్రేక్ అని నిర్వహకుడు పీటర్ ప్రసాద్ చెప్పి ఆచరించలేదు.
- సౌండ్ & మైక్ సిస్టమ్ అధ్వాన్నం.
- రెండుసార్లు కరెంట్ పోయి అసహనానికి గురయ్యారు.
- దైవజనులు(ముఖ్య ప్రసంగికులు) వెళ్ళిపోగానే.... ఇన్విటేషన్‌లో చార్జీలు, గిఫ్ట్ ఇవ్వబడునని ప్రచురించారు?
- గతంలో లాగే తన సహజ శైలిలో పీటర్ ప్రసాద్ భోజనాలు జరుగుతుంటే 'జంప్'. ఛార్జీలు లేవు... గిఫ్టులూ లేవు.
- చాలా మంది శాపనార్థాలు పెట్టుకుంటూ ఉస్సూరని వెళ్ళారు.
- ఇస్తానంటే ఆశ. కొడతానంటే భయం సహజమే కదా!

కానీ ఇలా మాయమాటలు చెప్పి జనాన్ని రప్పించి డబ్బులు దండుకోవడం ఈయనగారికి కొత్తేమీ కాదు గతంలో బిషప్ హ్యారీ సెబాస్టియన్ వద్ద కూడా ఇలాగే రూ. 5000/-తీసుకొని ఇలాగే గేమ్ ఆడితే 'కాకి లెక్కలతో ఖంగుతిన్న పాస్టర్లు' అనే శీర్షికన 'క్రైస్తవ సమాజం' మోసాన్ని బయట పెట్టింది. దాంతో కొంత మంది ఇతగాడి మాయల్లో చిక్కుకోకుండా జాగ్రత్తపడుతున్నారు. సేవకులను అడ్డుపెట్టుకొని దండుకోవడానికి అలవాటు పడ్డ ఇలాంటావారి పట్ల సేవకులు, విశ్వాసులు, సంస్థ నాయకులు అప్రమత్తంగా ఉండాలి.

# ఏలూరు సమాధుల తోట కమిటీ అధ్యక్ష, కార్యదర్శుల రాజీనామా

*(1వ పేజీ తరువాయి)* తోట కమిటీ గౌరవ అధ్యక్షునికి అందజేసినట్లు కమిటీ సభ్యులు కొందరు తెలియజేసారు. అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న ఫాదర్ చార్లెస్ ఈ పని ముందుగా చేసివుంటే బాగుండేదని పలువురు సేవకులు భావిస్తున్నారు. దయాసిస్‌లో బదిలీలు జరిగిన తరువాత ఈ నిర్ణయం తీసుకోవడం సబబుగా లేదని కమిటీలో కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇన్నేళ్ళుగా కమిటీ పేరుతో వసూలు చేసిన డబ్బుకు ఎటువంటి జమా ఖర్చులు చెప్పకుండా తమ వ్యక్తిగత ఖాతాల్లో డబ్బు దాచుకొని జల్సా చేసారు కనుకనే సమావేశం వేసి సభ్యుల సమక్షంలో రాజీనామా చెయ్యకుండా గుట్టు చప్పుడు కాకుండా ఇలా రాజీనామా చేసారని ఇది ఎంత వరకు న్యాయమని పలువురంటున్నారు. కనీసం ఇప్పుడున్న కమిటీ అయినా చిత్త శుద్ధితో వ్యవహరించి ప్రతీ నెలా కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఐక్యతతో ఉంటే ఇతరులకు ఆదర్శంగా ఉంటారన్నారు. క్రైస్తవ పత్రికల్లో తప్పుడు కథనాలు రాసేవారికి, ప్రచారం చేసేవాళ్ళ నోటికి తాళ్ళం వేసినట్లుకూడా ఉంటుందని సూచిస్తున్నారు. మొత్తానికి 'క్రైస్తవ సమాజం' పేరుతో సమాధుల తోట కమిటీ దౌర్జన్యాలకు తెర పడిందని అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

## ఏలూరు నగర విశేషాలు

- ఏలూరు నగరంలో సేవకుల మధ్య వర్గ బేధాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి.
- ఇటీవల నగరంలో తెనాలి నుండి ఒక దైవజనుడు విచ్చేసి కాపర్ల సదస్సు నిర్వహించారు. హాజరైనవారందరికీ రూ. 100/- కానుకిచ్చారు.
- సత్రంపాడులోని ఒక దైవజనుడి స్మారక కూటానికి కొంతమంది సేవకులకే ఆహ్వానం అందించారు. ఇలా జరగడానికి కారణం శాంతి నగర్‌లోని ఓ యువ సేవకుని సలహాలే మూలం అని చెప్పుకుంటున్నారు.
- జూలై 2వ తేదిన ఎల్.ఇ.ఎఫ్ వ్యవస్థాపకులు జాషువా డేనియల్ ఏలూరులో ఒకరోజు సభ నిర్వహించారు. అయితే ఈ సభకు కూడా అన్ని సంఘాలకు ఆహ్వానం లేకపోవడం విశేషం.
- 'క్రైస్తవ సమాజం'లో వచ్చిన వార్తలపై ఆర్సీయం కి చెందిన ఓ ఫాదర్ స్పందించి వీరు రాసిన వార్తలన్నీ నిజాలేనా అంటూ ఏలూరు సేవకులను అడగడం విశేషం.
- కొంతమంది నాయకులైన సేవకులు క్రిస్మస్ కి అప్పుడే ప్రణాళికలు సిద్ధం చేసుకొని ఎంతో ఘనంగా నిర్వహించాలని, ఎవరిని పిలవాలి అన్న విషయాలపై తర్జన భర్జన చేసుకుంటున్నారు.
- శాంతి నగర్‌లో(వలసవచ్చిన) ఓ పెద్దయ్యగారు 'క్రైస్తవ సమాజం' ప్రతినిధిపై విరుచుకుపడి స్థాయిని మరచి మాట్లాడారు. వారి నిమిత్తం ప్రార్థన చేద్దాం.
- క్రైస్తవ నాయకులు క్రైస్తవ పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించకుండా ఇతర రాజకీ పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించడం ఏమిటని విశ్వాసులు చెవులు కొరుక్కుంటున్నారు.
- పరిశుద్ధ గ్రంథాలను పేపర్ మిల్లుకు అమ్మేసిన వ్యక్తి బెయిల్ కొరకు నగరంలోని ఓ ప్రముఖ లాయర్‌ను సంప్రదించినట్లు వినికిడి.
- ఏలూరు నగరంలో కొంతమంది వ్యక్తులు కావాలని 'క్రైస్తవ సమాజం' గురించి, దాని సిబ్బందిని గురించి తప్పుడు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారు. ఖర్చు లేకుండా తనకు శ్రమ తగ్గించి ఉచితంగా 'క్రైస్తవ సమాజం' పత్రికను ఈ విధంగా అడ్వటైజ్ చేస్తున్నందుకు స్థానిక ప్రతినిధి వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

పత్రిక మీకు ఆశీర్వాదకరంగా ఉంటే మీ తోటివారికి పరిచయం చెయ్యండి.
సం॥ చందా కేవలం రూ.150/- మాత్రమే
పత్రికాఫీసు అడ్రస్ :
'క్రైస్తవ సమాజం'
11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275
ప॥గో॥జిల్లా. సెల్ : 9963069484
ఈ - మెయిల్ : samajam@rediffmail.com
csamajam@gmail.com

Beracah Vocational Junior College Beracah Vocational Junior College
యేసుక్రీస్తు సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు ఆమేన్. రోమా 9:5
2004 సం॥లో నరసాపురంలో ప్రారంభించబడి, ఒకేషనల్ కాలేజీలలోనే
అత్యున్నత క్రమశిక్షణ, అత్యధిక ఉత్తీర్ణత కలిగిన ఒకే ఒక అగ్రగామి విద్యా
బెరాకా ఒకేషనల్ జూనియర్ కాలేజ్
Recognised by the Board of Intermediate, Govt. of A.P
రాయపేట, నర్సాపురం - 534 275, ఫోన్స్ : 08814-277604 (O), 274457




2 సంవత్సరములు ఇంటర్మీడియట్ ఒకేషనల్ (వృత్తి విద్య) కోర్సులు
బెరాకా మీకు అందిస్తున్న సువర్ణావకాశములు

మా ప్రత్యేకతలు :
- మంచి క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం
- అనుభవం, అర్హతలు కలిగిన అధ్యాపకులు
- మంచి ఎక్విప్‌మెంట్ కలిగిన లాబ్స్
- ఎడ్యుకేషన్ పూర్తి అయ్యేంత వరకు కెరీర్ గైడెన్స్
- విశాలమైన తరగతి గదులు
- గలదు
- విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యము మరియు బాలబాలికలకు, బాలురకు గవర్నమెంటు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వసతి కలదు
- బస్సు, రైల్వే పాస్ సదుపాయములు కలవు

కోర్సులు :
1. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్(నర్సింగ్) M.P.H.W(F)
2. మెడికల్ లాబ్ టెక్నీషియన్ M.L.T
3. ఆఫ్తాలిమిక్ టెక్నీషియన్ O.T
4. అకౌంటింగ్ & టాక్సేషన్ A&T
5. డెంటల్ హైజినిస్ట్ DH
6. ఎలక్ట్రికల్ వైరింగ్ & సర్వీసింగ్ EW&SEA
7. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ SE

నరసాపురం పట్టణంలో 2007-08 జిల్లా స్థాయి ప్రతిభా అవార్డు సాధించిన ఏకైక సంస్థ
2010-11 సం॥నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. మీ కోర్సు ఎంపిక చేసుకొనండి.

వివరములకు
Ln. దాసరి దేవరాజు
సెక్రటరి & కరస్పాండెంట్
సెల్ : 9849117292
Beracah Vocational Junior College Beracah Vocational Junior College

# బీఎస్ఎన్ఎల్ కొత్త కూపన్లు

**ఏలూరు** : బిఎస్ఎన్ఎల్ సరళ్ అనంత్ ప్లాన్‌లో ఎఫ్ఆర్‌సి-42, ఎఫ్ఆర్‌సి-48 అనే కొత్త రీఛార్జి కూపన్లు ప్రవేశపెట్టినట్లు టెలికం జియం ఎల్.అనంతరామ్ తెలిపారు. వీటిలో టాక్ టైమ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఎఫ్ఆర్‌సి-42 ధర రూ. 42/-లు ఉంటుందని, లోకల్, ఎస్‌టిడి ఛార్జీలు బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌లకు సెకనుకు 1 పైసా, ఇతర నెట్‌వర్క్‌లకు సెకనుకు 1.2 పైసలు, ఎస్ఎమ్ఎస్ లోకల్ 50 పైసలు, నేషనల్ 60 పైసలు ఉంటుందని ఆయన తెలిపారు. ఎఫ్ఆర్‌సి-48 ధర రూ. 48/-లు ఉంటుందని ఆయన తెలిపారు. లోకల్, ఎస్‌టిడి ఛార్జీలు నిమిషానికి 49 పైసలు, ఎస్ఎమ్ఎస్ లోకల్, నేషనల్ 49 పైసలు ఉంటుందని ఆయన తెలిపారు. మిగతా షరతులన్నీ ప్లాన్ ప్రకారం వర్తిస్తాయని ఆయన తెలిపారు.

చార్లెస్ స్పర్జన్ అనుదిన వాక్య ధ్యానాలు, విడియో డౌన్‌లోడ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# మేఘన స్వచ్ఛంద సంస్థ సేవలు విస్తరించబడాలి : ఐసిడిఎస్ పిడి రాఘవరావు

**యలమంచిలి** (ప॥గో॥జిల్లా) : జిల్లాలోని ఎంతో మారు మూల ప్రాంతమైన కనకాయలంక గ్రామంలో మేఘన వంటి స్వచ్ఛంద సంస్థలు ఉదారంగా ముందుకు వచ్చి బాలబాలికలకు స్కూల్ యూనిఫామ్స్ బహూకరించడం ఎంతో శుభపరిణామమని స్త్రీ మరియు శిశుసంక్షేమ అభివృద్ధి సంస్థ పశ్చిమగోదావరి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రాఘవరావు అన్నారు. తాను పుట్టిన గ్రామం కోసం సంస్థ అధ్యక్షులు ఉదయభాస్కర్ పడుతున్న శ్రమ పలువురికి ఆదర్శమన్నారు. భవిష్యత్తులో మేఘన ద్వారా మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఇటీవల లంక గ్రామంలో మేఘన ఇంటీరియర్ పీపుల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (ఎమ్‌ఐపిడిఓ) ఆధ్వర్యంలో అంగన్‌వాడి బాలబాలికల స్కూల్ యూనిఫారమ్ పంపిణీ కార్యక్రమానికి పిడి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అటు ప్రభుత్వం ఇటు స్వచ్ఛంద సంస్థల ద్వారా వచ్చే సహాయాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమానికి హాజరైన మరో అతిధి మండల ఎమ్మార్వో ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ అన్నీ ఉండి కూడా పొరుగువారికి సాయపడని నేటి దినాల్లో తాను జన్మించిన గ్రామం కోసం మేఘన స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజానికి మార్గదర్శకంగా ఉందన్నారు. అధ్యక్షులు ఉదయభాస్కర్ మాట్లాడుతూ తనకు తాను చేసుకోవడం కంటే పరులకు చేసిన సేవలోనే తృప్తి ఉందన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలందరికీ ఆయన రాఘవరావు చేతులమీదుగా యూనీఫామ్స్ బహుకరించారు.



రాఘవరావుకు మెమెంటో అందిస్తున్న కార్యకర్తలు



రాఘవరావు చేతులమీదుగా యూనిఫామ్స్ అందిస్తున్న ఉదయభాస్కర్

సంస్థ అధ్యక్షులు ఉదయభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత అతిధులకు స్థానిక అంగన్వాడి కార్యకర్తలు సిస్టర్ శకుంతల, సత్యవతి పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. తొలిసారిగా గ్రామానికి విచ్చేసిన సందర్భంగా పిడి రాఘవరావుకు స్థానిక కార్యకర్తలు మెమెంటో ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో మేఘన సంస్థ గౌరవ సభ్యులు పాస్టర్ కారుపాటి శాంతిసాగర్ ఏలూరు, అంగన్వాడి సూపర్‌వైజర్ లక్ష్మి, స్థానిక సర్పంచ్ వీరవేణి, ఎంపిటీసి లక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓ.యం పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన

**విశాఖపట్నం** : మహా విశాఖ నగరంలో ఓ.యం బుక్స్‌వారి ఆధ్వర్యంలో జూలై 5 నుండి 10 వరకు బైబిల్ పుస్తక ప్రదర్శన జరిగింది. నగర నలుమూలల నుండి పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన లభించిందని బుక్ షాప్ మేనేజర్ బ్రదర్ బి. మహేష్ తెలిపారు.

ఈ ప్రదర్శనలో విలువైన బైబిళ్ళు, పాటలు, ప్రసంగాల సి.డిలు, వ్యాఖ్యాన గ్రంథాలు, భక్తుల జీవిత చరిత్రలు ఇంకా ఆధ్యాత్మికాభివృద్ధికి ఉపకరించే మరెన్నో గ్రంథాలు, పుస్తకాలను తగ్గింపు ధరలకు ఈ 5 రోజులు ఓయం వారు అందించారు.

**త్వరలో రాజమండ్రి, కాకినాడలలో :** దేవుని చిత్తమైతే సెప్టెంబరు, అక్టోబరు మొదటి వారాలలో రాజమండ్రి, కాకినాడలలో ఈ పుస్తక ప్రదర్శనను తగ్గింపు ధరలతో ఏర్పాటు చేయనున్నట్లు మహేష్ తెలిపారు. డిశెంబరు మొదటివారంలో విశాఖ నగరంలో తిరిగి పుస్తక ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు.

## నిడదవోలు సమాచారమ్

*రెవ. జి.జె. ప్రమోద్ కుమార్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం' నిడదవోలు, ప॥గో॥జిల్లా*

**మాధవరంలో...** గత నెల 17 నుండి 19 తేది వరకు 'క్రైస్ట్ చర్చ్ మినిస్ట్రీస్' సువార్త స్వస్థత సభలు అత్యంత దీవెనకరంగా జరిగాయి. దైవజనులు పాస్టర్ డి. నోవహు అధ్యక్షతన డా॥ డి. చంద్రరావు (నిడదవోలు), రెవ.ఐజక్(భీమవరం), రెవ. డి.వి. ప్రసాద్(తాడేపల్లిగూడెం) వాక్య సందేశమందించి గ్రామమంతటిని ఉజ్జీవింపజేశారు. దాదాపు వెయ్యి మంది హాజరయ్యారు.

**సింగవరంలో...**వాటర్ టాంక్ గ్రౌండ్‌లో 23 నుండి 25వ తేది వరకు 'నా శిష్యుడు' మాస పత్రిక ఎడిటర్ ఆధ్వర్యంలో రక్షణ సువార్త సభలు ఆశీర్వాదకరంగా జరిగాయి. రెవ. వై.విలియం కేరీ (తణుకు), రెవ. మైఖేల్ బ్రౌన్(పంగిడి) వర్తమానాలందించగా సభకు హాజరైనవారంతా ఆత్మీయంగా బలపడ్డారు. గ్రామమంతా ఉజ్జీవింపబడింది. అదే విధంగా 24,25 తేదిలలో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు రెవ.యు. ఇశ్రాయేల్ ఆధ్వర్యంలో సువార్త దండయాత్ర సింగవరం, తీరుగూడెం గ్రామలలో జరిగింది. రెవ. ప్రమోద్ కుమార్, రెవ. జార్జిబాబు, బి.ఆశీర్వాదం, సంతోష్ కుమార్, ఎం. మార్కు మొదలగు దైవజనులు సువార్త దండయాత్రలో పాల్గొని సువార్తను ప్రకటించి కరప త్రాలు పంచుట ద్వారా దేవుని ఘనపరిచారు. ఈ సభలకు మరియు సువార్త దండయాత్రకు సహో॥ చదలవాడ యోసేపు పూర్తి ఆర్థిక సహాయమందించారు.

**నిడదవోలులో...**గత నెల 25,26,27 తేదిలలో 'గుడ్ మినిస్ట్రీస్' ఆధ్వర్యంలో రక్షణ సువార్త సభలు రెవ. ఎం. కృపా సామ్యేల్ అధ్యక్షతన స్థానిక ముంగరత్నం కాంపౌండ్ నందు ఆశీర్వాదకరంగా జరిగాయి. 'గుడ్ న్యూస్ మెలోడీస్' సంగీత బృందం సంగీత కళాకారులు మరియు గాయకులు ఆధ్యాత్మిక గీతాల ద్వారా మనసులను ఉల్లసింపజేసారు. వర్తమానికులు రెవ. జాన్ మంగాచార్యులు మరియు రెవ. దొరైరాజు దేవుని వాక్యమందించి సభికులందరిని ఉజ్జీవింపజేశారు. సభల కన్వీనర్ ఎం. కన్నం దాస్ సభలు విజయవంత మైనందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక దైవజనులంతా పాల్గొని కన్వీనర్‌కు మరింత ప్రోత్సాహాన్నిచ్చారు.


## ఆల్ ట్రూత్ బైబిల్ థియోలాజికల్ యూనివర్సిటి - ఇంటర్నేషనల్

Regd. by Govt of India, ACC to JGU, Germany
H.O : Bangalore

అనుభవజ్ఞులైన పాస్టర్లకు, సువార్తికులకు సంస్థ నాయకులకు శుభవార్త!
అట్టి దైవజనులు ఇంటి వద్దనే ఉండి అతి విలువైన బైబిల్ కోర్సులు చేసుకొనే సదవకాశం!!

**Courses Offered : B.Th., B.D., M.Th., M.Div., B.Min., Ph.D., D.D**

**Ordinations :** బిషప్ డా॥ **అబ్రహాం వేల్పుల** గారిచే పాస్టర్, ఎవాంజలిస్ట్, రెవరెండ్ ఆర్డినేషన్లు మరియు డాక్టరేట్ పట్టాలు అందజేయబడును.

వివరములకు :

రెవ. డా॥ **పి. రాజారావు**
A.P. Co-ordinator
H.No.: 22-2-47, నెహ్రూనగర్
**న్యూ పాల్వంచ**, ఖమ్మం జిల్లా
**సెల్ : 9394069399**

**అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు రూ.100/- M.O చేయగలరు.**

రెవ. **పి. జేమ్స్**
Co-ordinator
H.No.: 2-1-90, రాజుపేట
**మణుగూరు**, ఖమ్మం జిల్లా
**సెల్ : 9701495816**


# కళ్యాణ వేదిక

*Marriage is honourable in all Heb. 13:4*

## వధువు కావలెను

| వరుని వివరములకు : (9705522995, 9014124995) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 32 | వయస్సు : 25+ |
| ఎత్తు : 5'.8" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : MBA | విద్య : ఎదేని డిగ్రీ |
| ఉద్యోగం : Own Business (Printing Press) | ఉద్యోగం : పట్టింపు లేదు |
| కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (9966165620, 9290586658) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 26 | వయస్సు : 20+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.Sc., M.A., B.Ed., | విద్య : ఎదేని డిగ్రీ |
| ఉద్యోగం : Lecturer in Degree & P.G College, Bhimavaram | ఉద్యోగం : ఏదైనా గవర్నమెంటు ఉద్యోగం |
| కులము : మాదిగ(క్రిస్టియన్) | కులము : మాదిగ(క్రిస్టియన్) |

| వరుని వివరములకు : (9705522995, 9014124995) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 35 | వయస్సు : 26+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.0"+ |
| రంగు : ఎరుపు | రంగు : -- |
| విద్య : LOMM | విద్య : ఎదేని డిగ్రీ |
| ఉద్యోగం : V. VIP Photographer & Journalist | ఉద్యోగం : ఏదైనా గవర్నమెంటు ఉద్యోగం |
| కులము : శెట్టిబలిజ(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (9849399430, 08819-247614) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 30 | వయస్సు : 24+ |
| ఎత్తు : 5'.5" | ఎత్తు : 5'.0"+ |
| రంగు : చామన చాయ | రంగు : ఎరుపు |
| విద్య : Diploma in Engineering | విద్య : ఎదేని డిగ్రీ |
| ఉద్యోగం : స్వంత వ్యాపారం, వ్యవసాయం(ఉద్యోగం అవసరం లేదు) | ఉద్యోగం : -- |
| కులము : మాదిగ(క్రిస్టియన్) | కులము : మాదిగ(క్రిస్టియన్) |

## వరుడు కావలెను

| వధువు వివరములకు : (9866734250, 9491718283) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 29 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.4+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : B.Sc., Diploma in Computers | విద్య : ఏదైనా డిగ్రీ/థియోలాజికల్ స్టడీ |
| ఉద్యోగం : ప్రైవేటు స్కూల్ టీచర్ | ఉద్యోగం : దైవసేవకులు/సేవ పట్ల ఆసక్తి గలవారు |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9966165620, 9290586658) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 28+ |
| ఎత్తు : 4'.9" | ఎత్తు : 5'+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : M.Tech | విద్య : MCA or M.Th., |
| ఉద్యోగం : Asst. Proffessor in Engeneering College, HYD | ఉద్యోగం : ఏదైనా మంచి ప్రొఫెషన్ |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9704158507, 040 27630068) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 29+ |
| ఎత్తు : 5'.4" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : BHMS | విద్య : MBBS |
| ఉద్యోగం : Asst. Proffessor in Engeneering College, HYD | ఉద్యోగం : సేవాదృక్పధం కలిగిన వైద్యులైవుండాలి |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టియన్ |

**మీ పిల్లల వివరాలు పై విధంగా 'క్రైస్తవ సమాజం' కు తెలియజేయండి. మీరు పత్రిక చందాదారులైయుండి, రూ.50/- ప్రచురణ ఖర్చుల నిమిత్తం పపించండి. సుళువైన మార్గంలో మంచి సమాచారం అందుకోండి.**
**అడ్రస్ : కళ్యాణవేదిక, c/o. 'క్రైస్తవ సమాజం', 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా**



**2010 జూన్ 30వ తేదిన ప॥గో॥జిల్లా పాలకొల్లు వాస్తవ్యులు, దైవజనులు రెవ. ఎస్.ఎన్. అధికారి, శ్రీమతి వీరమణి దంపతుల కుమార్తె కల్పన మేరి, కృష్ణా జిల్లా విజయవాడ వాస్తవ్యులు వెంకటేశ్వరరావు దంపతుల కుమారుడు రఘు రాజ్‌కుమార్ ల వివాహ మహోత్సవం పరిశుద్ధులచే ఘనముగా జరిపించబడింది. నూతన వధూవరుల దాంపత్య జీవితము ఆశీర్వాదకరముగా వర్ధిల్లునట్లు ప్రార్థించగోరుచున్నారు.**

**చిన్న పిల్లల యానిమేటెడ్ బైబిల్ వీడియో కథల కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com**



'క్రైస్తవ సమాజం'తో ముఖాముఖి

# ఆచార్య ఆరార్కే అంతరంగం

## సంఘాలు ఏకమైతే న్యాయస్థానాలు మూతబడతాయి

(గత సంచిక తరువాయి భాగం)

డి. ఉదయభాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం'

**క్రై.స :** ఒకప్పుడు రేడియోలో సువార్త ప్రకటన అంటే ప్రజలు ఎంతో ఆశ్చర్యపడేవారు. ఆ వాక్యాన్ని వినడానికి కనిపెట్టుకొని ఉండేవారు. అయితే నేడు శ్రవణ యంత్రం స్థానే దృశ్య శ్రవణ యంత్రం ద్వారా అనేక మంది ప్రభువు సువార్తను అందిస్తున్నారు. ఇబ్బడిముబ్బడిగా ఛానళ్ళు వచ్చాయి. ఇప్పుడు టి.వి పరిచర్యపైన, టి.విలో సువార్త ప్రకటించే బోధకులపైన మీ అభిప్రాయం ఏమిటి? పాత తరం ప్రసంగికులుగా నేటి తరం బోధకులకు ఏమైనా సలహాలు ఇవ్వాలనుకుంటున్నారా? అసలు సేవకులంటే? వారికి ఏవైనా ప్రామాణికలు ఉన్నాయా?

**ఆరార్కే :** రేడియోలో నేను మాట్లాడిన దినాల్లో విని విశ్వసించేవారు. మాట్లాడే వ్యక్తి ఇక్కడ వారికి అనవసరం. ఆ వ్యక్తి ద్వారా వచ్చే అమృత వాక్కులను అనేక లక్షల మంది విని విశ్వసించినట్లు ఆధారాలున్నాయి. అయితే నేటి దినాల్లో టి.వి ద్వారా వచ్చే వాక్యం కంటే టి.విలో ప్రసంగించే వ్యక్తులను విశ్వసిస్తున్నారు. ఆ వ్యక్తిని అనుసరిస్తున్నారే తప్ప వారి బోధలవైపు ఆకర్షితులవ్వడంలేదు. చాలా మంది రకరకాల వేషధారణలతో ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారు. కొందరు అనుభవం లేని బోధలు చేస్తున్నారు. సిరికి దేవునికి దాసులై వుండడం కష్టం. పిలిచిన దేవుడు విడిచిపెట్టడు. మనుష్యులను అడిగేవాడు దేవునిని అడగలేడు. అసలు అడిగి పొందుకోవడం తెలియదు. అడిగి పొందుకున్నవాడు మనుష్యులపై ఆధారపడి అడగలేడు. సేవకు ప్రమాణం సేవే. సేవకుడు ఎవరైనా సరే ఆయన పిలుపు కలిగి ఉండాలి. డెడికేషన్ ఉండాలి. సేవపై ఉత్కంఠత కలిగి ఉండాలి. నేడు సేవకులకు నేను చెప్పే మాటలు ఇవే... దేవుడే మనుష్యులను ధనవంతులను చేయాలి తప్ప మనుష్యులు కాదు.

**క్రై.స :** అయ్యా మూర్తిగారూ! నేడు ఎక్కడబడితే అక్కడ ఐక్య సహవాసాలు, ఐక్య కూటమిలు ఏర్పాటవుతున్నాయి. సంఘాల్లో చూస్తే కుల బేధాలు, సిద్ధాంత రాద్ధాంతాలు, పేద ధనిక తేడాలు తదితర తదితరమైనవన్నీ లోతుగా వేళ్ళూనుకుంటున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఐక్యత అనేది పై సహవాసాల వల్ల సాధ్యపడుతుందంటారా? ఇవన్నీ నిజమైన ఐక్యతను తేవడానికేనంటారా?

**ఆరార్కే :** కూటాలు, సహవాసాలు...వీరంతా బంగాళా దుంపల్లాంటివారు. బంగాళా దుంపలు సంచుల్లో వేసి ఎంత కూరినా ఒకదానికొకటి అంటుకోవు. ఈ మాదిరి మన ఐక్య సహవాసాలున్నాయి. శాఖా బేధాలు లేకుండా అన్ని సంఘాలు ఏకమైతే న్యాయస్థానాలు మూతబడతాయి. బోధకులందరినీ సమీకరించి ఒకే వేదిక ఏర్పాటు చేసుకోవాలి. మనవాళ్ళే ఐక్యతను కాపాడుకోలేకపోతున్నారు. ఒకే ఊరిలో నాలుగు, మూడు యూనియన్‌లుంటున్నాయి. సేవకుల మధ్య ఇన్ని అవసరం లేదనేది నా అభిప్రాయం. నెహెమ్యా కాలంలో ఒకరినొకరు హత్తుకొని ఉన్నారు. ఇంగ్లీషు అక్షరాలు మొదటి అచ్చులో 'ఐ' అనే అక్షరం లాంటివారు వీరంతా. 'ఐ' అంటే నేనే అనే అహంకారం ఉంది. అది పోవాలి. అప్పుడే ఐక్యతకు అర్థం పరమార్థం ఉంటుందనేది నా వాదన.

**క్రై. స :** సార్ మూర్తిగారూ! మీరు ఇటీవల ఏలూరు నగరంలో 'దేశం కోసం ప్రార్థన' అనే ఒక కార్యక్రమానికి హాజరయ్యారు కదా. దానిపై మీ కామెంట్ ఏమిటి?

**ఆరార్కే :** యేసు ప్రభువు భారత దేశం కోసం కూడా వచ్చాడు. ఇది అక్షర సత్యం. 'భారత దేశమా... యేసుకే సొంతమా?' అని పాడుకునే బదులు నా ప్రియ సోదరుడా నీవు దేవునికే సొంతం అని పాడుకుంటే బాగుంటుంది. మనలో మనం విబేధాలు విడనాడినప్పుడు ప్రభువు అందరికీ సొంతం అవుతాడు. ఆ పాటలో లిరిక్ (పదాలు) మార్చుకోమని నేను ముందే చెప్పాను. భారత దేశమా యేసుకే సొంతం... అని పాడేటప్పుడు నీవెవరివో ఆలోచించు. పాకిస్థాన్‌వాడివో, పరాయివాడివో కాదుగదా! కార్యక్రమ అనంతరం నిర్వహకులు నా వద్దకు వచ్చి ఆ రోజు మీరు చెప్పిన ప్రసంగాన్ని తిరిగి మార్చమని అడిగారు. సరే తరువాత చూద్దాం అని చెప్పాను. ఆ పాట వివాదాస్పదంగా మారకూడదంటే ఆ పాటలోని లిరిక్స్ మార్చవలసి ఉందని నా అభిప్రాయం. వ్యక్తిగత ప్రాపకం కోసం వేరే మార్గాలు వెతుక్కోవాలి.

**క్రై. స :** సార్ మీరు 84 ఏళ్ళ మీ సేవా జీవితంలో ప్రభువు కోసం బలమైన సాధనంగా వాడబడుతున్నారు. ఇంకా ఏమైనా చేయవలసి ఉందా? అప్పుడు అలా చేయలేకపోయాను. ఇలా చేసి ఉంటే బాగుండును అనే భావన ఎప్పుడైనా కలిగిందా? అలాంటి విషయాలు గుర్తుకొచ్చినప్పుడు మీలో మీరు బాధపడిన సంఘటనలు ఏమైనా ఉన్నాయా?

**ఆరార్కే :** పొరపాట్లు చేయలేదని నేను అనను. నా రక్షణ చరిత్ర ప్రభువు రాసిపెట్టేసాడు. మధ్యలో ఏదైనా పొరపాటు చేశానని నాకు తెలిసిన తక్షణం ప్రభువు దగ్గర మోకాళ్ళూని క్షమించమని అడుగుతాను. సేవా జీవితంలో ఎన్నో ప్రతిఘటనలు ఎదుర్కొన్నాను. అయినా ఆయన నన్ను పోషించడం మానలేదు. నాకు తెలిసి తప్పు చేయలేదు. అలా చేయలేదు. ఇలా చేసానన్న భావన నాలో కలగలేదు. ఒక పరాయి దేశస్తుడు మనలను పోషించకూడదు. మన సంఘమే మనలను పెంచి పోషించాలి. సంఘానికి వాక్యమనే మంచి భోజనం పెడితే వాళ్ళే మన అవసరాలు తీరుస్తారు. ఇదే నేను నమ్మిన సిద్ధాంతం.

**క్రై.స :** సార్ చాలా మంది ప్రభువులోకి రాగానే పేర్లు మార్చుకుంటారు గదా! మరి మీరు రాయసం రాధాకృష్ణమూర్తి గానే మిగిలిపోయారు. అదీ కాక చాలా మంది పేరు చివర తోకలు ఏవేవో తగిలించుకుంటారు. మీరు అలాగైనా పెట్టుకోలేదెందుకు?

**ఆరార్కే :** మంచి ప్రశ్న. నా పేరు నా పేరుగానే ఉంటే ఎన్నో ప్రయోజనాలున్నాయి. ఒక సందర్భంలో నా పేరు నాకెంతో లాభం చేకూర్చింది. అసలు బానిసలకు ఇంటి పేరుండదు. యజమాని పేరు ఉంటుంది. ఈ పేర్లు మార్చుకోవడం అవిశ్వాసానికి అజ్ఞానానికి మూలం. ఫ్యాషన్ కోసం చాలా మంది పేరు చివర ఏవేవో తగిలించుకుంటున్నారు. అది వాళ్ళ ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. అంతే తప్ప వాళ్ళని వద్దని నేను చెప్పడానికి నేను సరిపోను. ఎవరి పేరు వారిష్టం.

**క్రై. స :** అయ్యా మీ వ్యక్తిగత సంగతులు చెప్పండి. మీ కుటుంబం, పిల్లలు, బంధువులు, ఆత్మీయులు...ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారు? వారేమైనా మీకు సహాయపడతారా?

**ఆరార్కే :** మా స్వగ్రామం గుంటూరు జిల్లా నర్సారావుపేట మండలం గోవిందపురం. మేము ఏడుగురు సంతానం. ఐదుగురు మగ పిల్లలం. ఇద్దరు ఆడ పిల్లలు. కుటుంబంలో ఆఖరివాడిగా పుట్టాను. మా తండ్రి లాయరుగా నర్సారావుపేటలో పనిచేసేవారు. నా తల్లి పెద్దగా చదువుకోలేకపోయినా, చదువుమీద విపరీతమైన శ్రద్ధ కనుపరచేవారు. ఆమె ప్రోత్సాహంతోనే ఉన్నత చదువులు చదివాను. అమ్మ మా అందరినీ సాకింది. నాకు దేవుడు అధిక బలం కంటే ఎక్కువ ఇచ్చాడు. బ్రతికినంతకాలం ఇలాగే వాక్యం బోధిస్తూ సాగిపోవాలని ఆశిస్తున్నాను. ఊపిరి ఆగిపోయే వరకు ప్రభువు సేవలోనే సాగిపోతాను. ఇకపోతే మీ పత్రిక 'క్రైస్తవ సమాజం' చాలా బాగుంది. ఇలాగే సాగిపోండి. క్రైస్తవులకు ఒక మంచి పత్రిక ఉండడం మనందరికీ గర్వకారణం, గాడ్ బ్లెస్ యూ.

ఇలాంటి గొప్ప దైవ జనుని కాపాడుకోవలసిన అవసరం క్రైస్తవ సమాజానికి ఎంతైనా ఉంది. కావున ఆయన ఆరోగ్యం, ఆయుష్షు కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని మనవి.(వచ్చే సంచికలో కలుద్దాం)

# క్రైస్తవ దేవాలయాల్లో క్రైస్తవులు ఉన్నారా?

**రా**ష్ట్రంలో క్రైస్తవ దేవాలయాల పేరుతో అనేక డినామినేషన్లు క్రైస్తవ చర్చిలు కట్టి ప్రతి ఆదివారం ఆరాధనా కార్యక్రమాన్ని ఒక తంతులా నడుపుతూ వాస్తవాలను వక్రీకరించి స్వార్థపూరిత బోధనలు స్వప్రయోజనాలకోసం చేసి క్రైస్తవ విశ్వాసులను మతం ముసుగులో తమ తమ స్వార్థ ప్రయోజనాల కొరకు దైవంగా పూజించబడే క్రీస్తును నమ్ముకోవలసిన బోధకులే క్రైస్తత్వాన్ని అమ్ముకుంటూ విశ్వాసులను తప్పుడు మార్గంలో నడిపిస్తురు. క్రైస్తవ సంస్థలు, క్రైస్తవ మత బోధకులు వారివారి ఆత్మ విమర్శ చేసుకొని రాబోయే దేవుని ఉగ్రతకు కఠినమైన రెండింతల శిక్షకు పాత్రులు కాకుండా ఆయా క్రైస్తవ సంఘాలలో క్రైస్తవులమని ధైర్యంగా చెప్పుకో గలిగిన విశ్వాసులను తయారు చేసి క్రీస్తు మార్గాన్ని క్రియల ద్వారా ఆవగింజంత చేయడానికి ప్రయత్నించి క్రీస్తు మార్గాన్ని అవలంభించడానికి మా ఈ చిరు ప్రయత్నాన్ని మన్నించి, అన్యదా భావించక సహృదయంతో నిస్వార్థంతో, నిజాయితీగా వాస్తవ క్రైస్తవ మార్గాన్ని అన్వేషించాలనే సదుద్దేశ్యంతో 'ఆత్మ విమర్శ' అనే శీర్షికను ప్రారంభించాము.

క్రైస్తవ సంఘాలలో నిజమైన క్రైస్తవులు ఉన్నారా అని ఆలోచన చేస్తే వారంలో సోమవారం మొదలు శనివారం వరకు పిల్లల స్కూల్ అప్లికేషన్ దగ్గర నుండి ఉద్యోగ దరఖాస్తులు, రాజకీయ రిజర్వేషన్లు మరియు అనేక లోక సంబంధమైన ఆర్థిక, సామాజిక, సాంఘిక విషయాల్లో క్రైస్తవులు క్రీస్తును అమ్ముకొని బహిరంగంగా భయం లేకుండా చర్చికి వెళ్తూ అనేకులు హిందువులమని వారి వారి ధృవీకరణ పత్రాలు జతపరచి ప్రభుత్వం ఇచ్చే ఎంగిలి మెతుకుల కొరకు నమ్మిన దైవానికి వ్యతిరేకంగా నయవంచన చేసుకుంటూ ఆదివారం మాత్రమే ఉదయం నుండి చర్చిలో క్రైస్తవులమని పరిశుద్ధ ప్రభువా అంటూ వ్యక్తిత్వాన్ని చంపుకుంటూ క్రైస్తవులుగా చెప్పుకుంటున్న అనేక మంది నులివెచ్చని క్రైస్తవులు. నిజమైన క్రైస్తవులు అనగా ఎస్సీ ఎస్టీ కులాల నుండి క్రైస్తవ మతాన్ని స్వీకరించిన వారు అనగా ప్రభుత్వం దృష్టిలో బి.సి(సి)గా పరిగణించబడుతున్నవారు మరియు అగ్ర కులస్తుల నుండి క్రైస్తత్వాన్ని స్వీకరించి మైనారిటీగా పరిగణించబడుతున్న చాలా తక్కువ మంది మాత్రమే రికార్డెడ్ క్రైస్తవులుగా ఉన్నారు. వారిని లెక్కలోకి తీసుకుంటే నూటికి రెండు నుండి మూడు శాతం మాత్రమే నిజమైన క్రైస్తవులని చెప్పక తప్పదు. అయితే ప్రతి ఆదివారం చర్చిలు మాత్రం నిండుతున్నాయి. పెద్ద పెద్ద క్రైస్తవ సభల్లో లక్షల మందితో గ్రౌండ్‌లు నిండుతున్నాయి. పుట్టగొడుగుల్లా రోజుకో కొత్త క్రైస్తవ సంస్థ పుట్టుకొస్తోంది. నిజంగా వారంతా క్రైస్తవులేనా ఒక్కసారి ఆలోచించండి. ఆత్మ వంచన చేసుకోకుండా యదార్థంగా క్రైస్తవ జీవితం కొనసాగించాలని క్రీస్తును ఆరాధించు ప్రతివారు ధైర్యంగా క్రైస్తవులమని చెప్పవలెనని 'క్రైస్తవ ఉద్యమం' కోరుకుంటోంది.

వచ్చే సంచికలో 'క్రైస్తవ ఉద్యమం' గురించి తెలుసుకుందాం.



- టి. జాన్ గెర్షోన్ శ్రీనివాస రావు
వ్యవస్థాపక అధ్యక్షులు
'క్రైస్తవ ఉద్యమం', హైదరాబాద్
సెల్ : 9849951262, 9963675041, 9000724943

● పల్లెపల్లెన రక్షణ సువార్త

# రాత్రి సమయంలో అందివ్వనున్న 'క్రీస్తు మహిమ సంఘం'

**ధర్మవరం** (అనంతపురం జిల్లా) : చిగిచర్ల గ్రామంలో కడు పేదరికంలో ఎన్నో శ్రమలు అనుభవిస్తున్న బ్రదర్ ఎ. రాజ్‌కుమార్‌కు ఓ సువార్తికుడు క్రీస్తును గూర్చి బోధించగా విని విశ్వసించి తాను పాపినని గ్రహించిన పాపాలను ప్రభువు సన్నిధిలో ఒప్పుకొని రక్షించబడి ప్రభువైన యేసును తన స్వంత రక్షకునిగా అంగీకరించారు. క్రీస్తు బిడ్డగా మారిన ఆయనను అన్యులకు సువార్తను ప్రకటించుటకు దేవుడు వాడుకుంటున్నారు. ఈ క్రమంలో నెలకు రెండు ప్రాంతాలలో సువార్త కూడికలు ఏర్పాటుచేసి సువార్త ప్రకటిస్తున్న తనకు ఇంకా అనేక చోట్ల ఇలాగే ప్రకటించాలని ఉన్నా ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ధైర్యం చాలక ఉన్న తరుణంలో అనంతపూర్ పట్టణంనుండి దైవజనులు, 'ఎవ్వర్ షైన్ మినిస్ట్రీ' పాస్టర్ పీటర్‌బాబు, 'లోక రక్షకుని ప్రార్థనా మందిరం' పాస్టర్ జాన్ విక్టర్, 'దీవెన మందిరం' పాస్టర్ విజయకుమార్ వీరి ముగ్గురిద్వారా దేవుడు రాజ్ కుమార్‌కు ధైర్యాన్నిచ్చి పల్లె పల్లెల్లో బలముగా వాడుకుంటున్నారు. ఇలాగే పాస్టర్ రాజ్‌కుమార్ మరియు ఆయన నడిపిస్తున్న 'క్రీస్తు మహిమ సంఘం' ఆధ్వర్యంలో ఇంకనూ అనేక ప్రాంతాలలో సువార్త ప్రకటించబడునట్లు ప్రార్థన చేద్దాం.

# సెమీ క్రిస్మస్‌లో సేవకులకు 'సూట్'లు బహూకరిస్తా

## 'కింగాఫ్ కింగ్స్ వాల్డ్ ఇవాంజలిజమ్' పాస్టర్స్ & లీడర్స్ మీటింగ్‌లో రెవ. కింగ్‌స్టార్

**(12వ పేజీ ఒబామా ఫోటో వార్త)**

**విజయవాడ** (కృష్ణా జిల్లా) : గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో జూన్ 29 మంగళవారం సాయంత్రం 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు 'వరల్డ్ ఇవాంజలిజమ్' డైరెక్టర్ రెవ. కింగ్ స్టార్ (ఒబామా) సేవకుల సదస్సు ఏర్పాటు చేసారు. పాస్టర్ సూరి జార్జి, రత్నం ఫ్రాన్సిస్, లాజర్, జె.ఆంద్రేయ తదితరులు ప్రార్థన చేసి పాటలు పాడి దేవుని మహిమపరిచారు. రెవ. కింగ్‌స్టార్ మాట్లాడుతూ పేద సేవకులందరూ తొడుక్కోవడానికి సరైన బట్టల్లేక బాధపడుతున్నారని, సొసైటీలో మంచి బట్టలు ధరించిన వారిని గౌరవిస్తున్నారని, నవంబరు 12,13,14 తేదిల్లో బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్స్‌లో సువార్త సభలు ఏర్పాటుచేసి వేదికమీద పేద సేవకులకు రూ.3000/- ఖరీదు చేసే 'సూట్' బహూకరిస్తానని తెలిపారు. కనుక త్వరపడి రూ.350/-లు కట్టి రిజిస్ట్రేషన్ చెయ్యించుకోవాలని, అక్టోబరు 14వ తేది ఆఖరు గడువని తన సెల్ 9618369367 కు సంప్రదించమని కింగ్‌స్టార్ తెలియజేస్తున్నారు.

హాజరైనవారిలో పాస్టర్ యం. యోహాను (శీతానగరం), సిహెచ్.జాన్‌వెస్లీ(గన్నవరం),దేవరపల్లి ఫ్రాన్సిస్, సత్యానందం తదితర్లున్నారు.


ఏ విద్యార్హత లేకపోయిన C.Th. తో ప్రారంభించి D.D. వరకు చేయవచ్చును.

ది హెబ్రోను బైబిల్ కాలేజ్ ఆఫ్ థియాలజి
THE HEBRON BIBLE COLLEGE OF THEOLOGY

Approved by The Hebron Open University of Christian Research and Training.
Govt. Regn. No. 138/06, (Autonomous) India and International USA

C.Th., B.Th., B.D., M.Div., M.Th., D.D., & Ph.D.,

ఇంటివద్దనే వుండి ఎవరి పనులు వారు చేసుకుంటూ పోస్ట్ ద్వారా చేయుటకు పైన వివరించిన (కరస్పాండెన్స్ కోర్సులు) కలవు. ఏ బేధంము లేకుండ వారి వారి అర్హతను బట్టి ప్రతి ఒక్కరు తక్కువ ఫీజులతో చేయుటకు అనుకూలమైన బైబిల్ కోర్సులు మరియు మేరేజి లైసెన్స్ అప్లై చేయుటకు కావలసిన అర్హతకు మరియు "ఆర్డినేషన్ సర్టిఫికెట్" కావలసినవారు రూ.100/- లు యం.ఓ. చేసి అప్లికేషన్ ఫారం మరియు వివరములు పొందగలరు.

127 దేశాలలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ నుండి ఎఫిలియేషన్ కలిగివున్నది.

వివరములకు : ప్రిన్సిపల్ / కరెస్పాండెంట్, బ్రదర్. యం.డబ్ల్యు. జోబ్, B.A., B.D.,
డోర్ నెం.: 17-6-8/1, ఖాదర్ వీధి, పూర్ణానందంపేట, విజయవాడ-520 003
ఫోన్ : 0866-2576167, సెల్ : 9848150167


తెలుగు క్రిస్టియన్ హిట్ సాంగ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.hpage.com

# పేపర్ తుక్కుగా మారిన మరిన్ని బైబిళ్ళు

*(1వ పేజీ తరువాయి)* పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నుండి ఈ బైబిళ్ళు తరలించబడుతున్నాయని 'సాక్షి' పత్రికలో వార్త వెలువడడంతో మరింత ఉత్కంఠ క్రైస్తవులలో రేగింది. అటు తరువాత పోలీసులు, వివిధ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ వ్యవహారమంతా ఇదే జిల్లా తాడేపల్లిగూడెం కేంద్రంగా జరిగిందని, ఈ వ్యవహారానికి సంబంధించిన సూత్రదారులు తాడేపల్లిగూడెంకు చెందినవారని తెలిసింది.

## తతంగమంతా బయటపడిందిలా...

అత్యంత ఖరీదైన పవిత్ర బైబిల్ గ్రంథాలు, వ్యాఖ్యానాలు, ఎంతో విలువైన సండే స్కూల్ మెటీరియల్ తదితరమైనాటిని పేపర్



లారీలోని మూటల్లో ఉన్న సండేస్కూల్ మెటీరియల్, బైబిళ్ళు, కామెంటరీలు

తుక్కు (వేస్ట్ పేపర్)గా చూపి శ్రీకాకుళం జిల్లా రేగడి మండలంలోని కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీకి తరలిస్తుండగా జూన్ 17వ తేదిన మార్గం మధ్యలో లారీలోనుండి రెండుమూడు చోట్ల మూటలు జారి కిందపడిపోయాయి. దీంతో గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం చక్కబెట్టి అక్రమ సొమ్ము గుటుక్కుమనిపిందామనుకున్న సూత్రధారుల బండారం మరో మారు బయటపడింది. జారిన మూటల్లో క్రైస్తవ సాహిత్యం ఉందని స్థానిక దైవసేవకులకు సమాచారమందడంతో ఎలర్టయ్యారు. ఈ వ్యవహారం క్షణాల్లో అందరికీ తెలిసిపోయింది. సమాచారమందుకున్న స్థానిక క్రైస్తవులు ఆందోళనకు దిగారు.

## సీఎం రోశయ్య బంధువు కావడమే అందుకు కారణమా?

కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీ యాజమాని కొత్త వెంట్రావు సీఎం బంధువేనని, కొన్ని నెలల క్రితం కొత్త వెంట్రావు కుమార్తెను సీఎం రోశయ్య మనవడికిచ్చి పెళ్ళిచేశారని, ఆ వివాహ సమయంలో రాజాంలో హెలికాప్టర్‌తో పువ్వులుకూడా చల్లించారని స్థానికులు చెబుతున్నారు. సీఎం దగ్గర బంధువు కావడమే వారిపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడానికి కారణమైయుంటుందని పలువురు భావిస్తున్నారు. ఎలాగైనా వారు ఈ కేసులో ఇరుక్కోకుండా తప్పించే ప్రయత్నాలను పోలీసులు మొదట్నుంచి చేస్తున్నారు. అసలు ఇలాంటి వ్యవహారంలో కొనేవాడు, అమ్మేవాడు ఇద్దరూ దోషులే. ఇరువురినీ పోలీసులు అదుపులోకి తీసుకోవాలి, దర్యాప్తు చెయ్యాలి. అయితే ఈ వ్యవహారమంతా ఏకపక్షంగా సాగడమే కాకుండా కేసులు కూడా సరైన సెక్షన్లకింద నమోదు చేయబడలేదనేది క్రైస్తవ నాయకుల వాదన.

సంఘటనా స్థలాన్ని స్వయంగా దర్శించి, పోలీసులను, అధికార్లను కలిసిన క్రైస్తవ నాయకురాలు, ఎమ్మెల్సీ క్రిస్టినా లాజరస్ కేసు నమోదుచేసిన సెక్షన్లు 40, 201లపై అసంతృప్తిని వ్యక్తపరిచారు. నిజానికి ఈ కేసు 245 సెక్షన్ కింద నమోదు కావలసి ఉందన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తపరిచారు.

చట్టం అందరికీ సమానంగా అమలయ్యేలా చూడాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడ్డవారి చుట్టాలుగా మారితే ఇక బడుగు బలహీనవర్గాలకు సరైన న్యాయం ఎప్పుడు జరుగుతుందని క్రైస్తవ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

## కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీకి కొమ్ముకాసిన పోలీసులు

మే నెలలో పట్టుబడ్డ లారీల్లో కేవలం కొన్ని బైబిళ్ళు మాత్రమే ఉన్నాయని అవి ఎలా వచ్చి చేరాయో తమకు తెలియదని కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీ ఓ పెద్ద కథ అల్లింది. కేవలం కొన్ని బస్తాల లిటరేచర్ మాత్రమే ఆ లారీలో ఉందని వాటిని పోలీసుల ద్వారా పాస్టర్లకు అందజేశామని యాజమాన్యం తెలివిగా తప్పించుకుంది. ఆనాటి ఘటనకు సంబంధించి స్థానిక సేవకులు, శ్రీనివాస్ అనే హైకోర్టు న్యాయవాది సహాయంతో ఇచ్చిన ఫిర్యాదును అతి కష్టంమ్మీద పోలీసులు నమోదు చేసుకొని ఏమాత్రం విచారణ జరపకుండా పేపరు మిల్లు యాజమాన్యానికి కొమ్ముకాసారు. కేసును ఉపసంహరించుకునే విధంగా చేసారు. ఆ వ్యవహారంలో లారీని సీజ్ చెయ్యటం గాని, లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోవడం కాని ఏమాత్రం జరగలేదు.

రెండవ సారి బయటపడ్డ ఈ వ్యవహారం కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీకి సుమారు 13 కిలోమీటర్ల దూరంలో జరగడంతో అసలు ఆ ఇండస్ట్రీకి ఈ వ్యవహారంతో సంబంధమే లేదని కొట్టిపారేసింది. దాన్నే పోలీసులు కూడా పరిగణలోకి తీసుకొని ఇంతవరకు కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీపై ఎలాంటి చర్యలు చేపట్టలేదు. మరి వే బిల్లులపై కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీ పేరు ఎందుకున్నట్లు? ఒకవేళ వారన్నట్లుగా వారికి సంబంధం లేకపోతే ఆలారీ లోడు ఇంకెక్కడికి వెళుతున్నట్లు? పోలీసులు సమాచారం రాబట్టారా?



లోడు ఎక్కడ నుండి వస్తున్నది, ఎక్కడికి వెళ్తున్నది తెలియజేసే లారీ వే బిల్లు, రశీదులు

## ఆందోళనకు దిగి, కేసులు పెట్టిన స్థానిక క్రైస్తవ నాయకులు

ఈ వ్యవహారంలో కేవీఆర్ పేపరు మిల్లు యాజమాన్యానికి ఏ విధమైన సం


రెవ. డిఎస్‌వియస్ కుమార్ నేతృత్వంలో ఫిర్యాదు అందజేస్తున్న స్థానిక క్రైస్తవ నాయకులు

బంధం లేదని ఇది పొరపాటున జరిగిపోయిందని, అసలు పేపరు తక్కు (వేస్ట్ పేపర్) లోడులోకి బైబిల్స్ ఎలా వచ్చాయో తమకు అర్థం కావడం లేదంటూ బుకాయించి, సర్దిచెప్పి మే నెలలో పెట్టిన కేసును ఉపసంహరించుకునేలా రేగడి పోలీసులు కథ నడిపించారు. ఇది మొదటి పొరపాటుగా భావించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూచుకుంటామని పేపరు మిల్లు యాజమాన్యం హామీ ఇవ్వడంతో స్థానిక పాస్టర్లు కేసును ఉపసంహరించుకున్నారు. లారీలో ఇవే దొరికాయంటూ 8 మూటల్లో పోలీస్ స్టేషన్‌కి తరలించిన బైబిళ్ళను పాస్టర్ల మొహాన కొట్టారు. పాస్టర్లు పెట్టిన కేసును ఉపసంహరించుకున్నారు.

అది జరిగి నెల రోజులు తిరిగాయో లేదో అదే తరహాలో మరో వ్యవహారం బయటపడే సరికి తీవ్రంగా కలత చెందిన పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు రెవ. డిఎస్‌వియస్ కుమార్ నేతృత్వంలోను, ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ నేతలు గంజి యోబు నేతృత్వంలో ఎబిసిసి కోఆర్డినేటర్ పి.శాంసన్ పాలకొండ సర్కిల్ రేగడి ఆముదాలవలస పోలీస్ స్టేషన్‌లలో కేసులు పెట్టి ఆందోళనకు దిగారు. దాంతో పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని, లారీని సీజ్ చేశారు. అయితే ఆ లారీ ఇప్పుడు పోలీసుల వద్ద లేదు.





పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు రెవ. డిఎస్‌వియస్ కుమార్ నేతృత్వంలో పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగిన స్థానిక క్రైస్తవ నాయకులు

## క్రైస్తవ అగ్ర నాయకుల్లో కొరవడిన నాయకత్వ పటిష్ఠత కేసు ఉపసంహరణకు కారణం : స్థానిక సేవకులు

మీరు వస్తారు. ఈ నాలుగు రోజులు గొడవ చేస్తారు. ఫోటోలు తీసుకుంటారు. పత్రికల్లో ఇచ్చుకుంటారు. వెళ్ళిపోతారు. ఆ తరువాత ఏది జరిగినా తమను పట్టించుకునే వారుండరు. మమ్మల్ని పట్టించుకునే తీరుబాటు మన అగ్రనాయకులకుండదు. వారి ఫోన్లు అందరికీ, అన్నివేళలా అందుబాట్లో ఉండవు. అలాంటప్పుడు ఏదైనా సమస్య వస్తే తామే బాధలు పడాలి తప్ప ప్రతి సారి ఎవరొచ్చి తమ పక్షాన నిలుస్తారు అన్న ఆందోళనతోనే మొదటిసారి కేసును విత్‌డ్రా చేసుకున్నట్టు తెలిసింది.

ఈసారి క్రైస్తవులైన రాష్ట్ర ఉన్నతాధికారులు సకాలంలో స్పందించబట్టి ఈమాత్రం సమాచారమైనా మనకు దక్కింది. కాని ఇందులోను లుకలుకలు జరిగినట్టు తెలిసింది. కుల సంఘాల జోక్యంతో నేరస్తులు తప్పించుకునే ప్రయత్నం చేసారు. అయితే ఈ వ్యవహారానికి సంబంధం ఉందని పోలీసులు అనుమానిస్తున్న ప.గో॥జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన సిద్ధిరాజు అనే వ్యక్తి మాత్రం బెయిల్‌పై విడుదలైనట్టు తెలిసింది. అయితే లూక్‌బాబు అనే మరో వ్యక్తి పేరు మొదట వినిపించి ఆ తర్వాత అతనికి సంబంధం లేదంటూ ఆ సామాజిక వర్గానికి చెందిన కొందరి నోట వినవస్తుండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు అదుపులోకి తీసుకున్న లారీ డ్రైవర్ తొలుత ఈ ఇద్దరి పేర్లను వెల్లడించినట్లు సమాచారం. అయితే ఆ తరువాత రెండవ వ్యక్తి పేరును ఎందుకు, ఎవరు తప్పించాలనుకుంటున్నారో? అసలు నిజంగానే ఆ వ్యక్తికి సంబంధం లేదా? అన్న దానిపై అనేక అనుమానాలు విశ్వాసుల్లో ఉన్నాయి.

### వెంటనే స్పందించిన 'క్రైస్తవ సమాజం'

సంఘటన జరిగిన రోజే 'క్రైస్తవ సమాజం'కు సమాచారం అందగా వెంటనే స్పందించి ఈ విషయాన్ని తూర్పుగోదావరి జిల్లా, శకరగుప్తంకు చెందిన దైవజనుల రెవ. విల్సన్, నర్సాపురంకు చెందిన సహో॥ కొండాపు సూర్య ప్రకాష్ ద్వారా బైబిల్ సొసైటీ అధికారులకు, ప్రభుత్వ ఉన్నతాధికారులలో క్రైస్తవులైనవారి దృష్టికి వెంటనే తీసుకురావడం జరిగింది. లేకుంటే ఈ పర్యాయం కూడా ఈ వ్యవహారాన్ని స్థానిక పోలీసులు గతంలో మాదిరిగా నీరుగార్చేవారే. ఈ వ్యవహారం ఇలాగే కొనసాగేది.

## హతసాక్షుల పిల్లలు అనాధలు కాదు

*(12వ పేజీతరువాయి)* సిలువ స్ఫూర్తి, ఇదే రిచార్డ్ వుర్మ్‌బ్రాండ్ స్ఫూర్తి డాక్టర్ పి.పి.జోబ్ ఆసయమని, "నా దేవా నా దేవా నన్నేల చేయి విడచితివి?" అని సిలువపై యేసు పలికిన మాటకు "నా దేవా నా దేవా నన్నెంతగా మహిమపరచితివి!" అని అర్థం చెప్పిన వుర్మ్‌బ్రాండ్ వంటి మహానుభావుల స్ఫూర్తితో కొనసాగే ఈ సేవలో పాలుపొందడం, ఈ సదస్సుకు హాజరుకావడం నాకు ఆశీర్వాదమని రాయ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుండి హింసించబడుచున్న క్రైస్తవ నాయకులు, సేవకులు హాజరయ్యారు.

## జవాబు దొరకని ప్రశ్నలు ఎన్నో

ఏది ఏమైనా ఇది పెద్ద టెర్రిస్టు వ్యవహారమో, మాఫియా బాక్‌గ్రౌండో, మతోన్మాద చర్యో కాదన్నది స్పష్టంగా తెలుస్తోంది. లారీ డ్రైవర్ ఇచ్చిన సమాచారం, లారీ నెంబర్లు, గతంలో కేవీఆర్ పేపరు మిల్లులో దొరికిన ఆధారాలు, వే బిల్లులు, స్థానిక క్రైస్తవుల సాక్ష్యాలు...

- ఇన్ని ఆధారాలుండగా ఈ కేసు పురోగతి సాధించడంలో పోలీసులు ఎందుకు తాత్సారం చేస్తున్నట్టు?
- ఈ కేసులో కేవీఆర్ పేపర్ ఇండస్ట్రీ యాజమాన్యాన్ని విచారించడం లేదెందుకు?
- ఈ వ్యవహారంలో అసలు నేరస్తులెవరు?
- బైబిళ్ళ లోడుతో దొరికిన లారీని పోలీసుల ఎందుకు విడిచిపెట్టేసారు? అలా విడిచిపెట్టే హక్కు వీరికెక్కడిది?
- ఇంత భారీ ఎత్తున తరలుతున్న బైబిళ్ళు, క్రైస్తవ సాహిత్యం ఎక్కడ దాచి ఉంచారు? ఎక్కడి నుండి వస్తున్నాయి? ఏ షిప్‌యార్డ్‌కు? అక్కడి నుండి భీమవరం, తాడేపల్లి గూడెంకు ఎలా తరలి వచ్చాయి?
- భీమవరం లేదా తాడేపల్లిగూడెంలలో ఎక్కడ వీటిని డంప్ చేసి ఉంటారు? ఇంకా ఎన్ని టన్నుల బైబిళ్ళు వీరి వద్ద మిగిలి ఉన్నాయి?
- ఈ వ్యవహారం ఇంతటితో ఆగినట్లేనా? మరిన్ని బైబిళ్ళు తుక్కుగా మారనున్నాయా?
- క్రైస్తవ నాయకులు ఈ కేసుపై సరైన వత్తిడి ఎందుకు తేలేకపోతున్నారు?
- మే నెలలో 'క్రైస్తవ సమాజం' ఈ వ్యవహారాన్ని పతాక శీర్షికన ప్రచురిస్తే క్రైస్తవ నాయకులు ఎందుకు ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకోలేదు?

ఈ ప్రశ్నలన్నింటికీ జవాబు దొరకడానికి ఎంతకాలం పడుతుందో వేచి చూడాలి.

మన దేవుడు సజీవుడు. ఆయన వాక్యాన్ని గ్రంథాన్ని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకుంటాడా? ఈ లోక ప్రభుత్వాలకు, అధికారాలకు, ధనానికి లొంగినవాళ్ళు ఒకవేళ కేసును తప్పుదోవ పట్టించవచ్చు లేక నామరూపాల్లేకుండా చేసెయ్యనూవచ్చు. కాని సర్వాధికారియు, జీవముగల దేవుని నుండి మాత్రం ఏ ఒక్కరూ తప్పించుకోలేరు. ఈ కేసులో ఎవరెవరి పాత్ర ఏమిటనేది మనకు తెలిసింది తక్కువే. కాని ఆయనకు సమస్తము తేటతెల్లం. ఈ వ్యవహారంలో ఆయన తీర్పు ఎవరెవరి ఎడల ఎలా ఉంటుందో ఆయనే మనకు త్వరలో బయలుపరుస్తాడు.

# కౌన్సిల్ అధ్యక్ష పదవికి శాంతిసాగర్ రాజీనామా

## క్రొత్త వారిని ప్రోత్సహించాలన్నదే కోర్ కమిటీ అభిప్రాయం



**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : జిల్లా ప్రధాన కేంద్రమైన ఏలూరు 'సిటీ పాస్టర్స్ కౌన్సిల్' అధ్యక్ష పదవికి పాస్టర్ కారు పాటి శాంతిసాగర్ రాజీనామా చేశారు. తన రాజీనామాను సభ్యులందరు అంగీకరించినట్లు 'క్రైస్తవ సమాజం' ప్రతినిధికి చెప్పారు. కౌన్సిల్ ప్రారంభంలోనే అనుకున్నట్లుగా ఏడాది కాలంపాటు అధ్యక్షునిగా కొనసాగి అనంతరం కొత్తవారికి అవకాశం ఇవ్వాలనే నిర్ణయానికి కట్టుబడి తాను రాజీనామా చేశానన్నారు.

ఈయన రాజీనామా నగరంలోని సేవకుల మధ్య పెద్ద చర్చనీయాంశమయ్యింది. వివరాల్లోకి వెళితే నగరంలో సుమారు 200 మంది సేవకులుండగా వీరి మధ్య మూడు నాలుగు అసోసియేషన్లున్నాయి. ఒకరు టౌన్ పాస్టర్స్ అని పెడితే మరొకరు సిటీ పాస్టర్స్ అని, ఇంకొకరు మండల పాస్టర్స్ అని రకరకాల నామకరణాలతో యూనియన్‌లు స్థాపించారు. వీరి మధ్య ఎప్పుడూ ఎలాంటి ఎన్నికలు జరగవు. పదవులు విడనాడరు. మరొకరికి అవకాశం కూడా ఇవ్వరు. అయితే వీటికి భిన్నంగా కొత్తవారిని ప్రోత్సహించాలనే దృక్పథంతో పాస్టర్స్ కౌన్సిల్ కొత్త ఒరవడికి నాంది పలికింది. అనుకున్న మాట ప్రకారం ఏడాది కాలం పూర్తికాగానే స్వచ్ఛందంగా తన అధ్యక్ష పదవికి రాజీనామా చెయ్యడంపై పలువురు సేవకులు హర్షం వ్యక్తం చేశారు. పదవుల కంటే పరమ తండ్రి సేవచేయడం భాగ్యమని ఎంచి ఇంత మంచి నిర్ణయం తీసుకున్న సాగర్ పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. తమ కౌన్సిల్ నందు ప్రతి ఏడాది ఇలాగే జరుగుతాదని, నూతన సేవకులను ప్రోత్సహించడం తమ ధన్యతగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ విధానం అమలు చేయడం వల్ల సేవకుల మధ్య బేధాభిప్రాయాలు వచ్చే అవకాశం ఉండదని వారు తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ ఐక్యతగా ఉండి పోరాడడానికే గాని, పదవుల పేరు చెప్పి సేవను అశ్రద్ధ చేయాలనే ఉద్దేశ్యం తమలో ఎవరికీ లేదన్నారు. అయితే నూతన అధ్యక్ష పదవికి పలువురు పోటీ పడడం విశేషం. ఏడాది కొత్త కౌన్సిల్ ఏర్పాటు చేసి నగరంలో సుమారు 20 కార్యక్రమాలకు పైగా దేవునికి మహిమకరంగా నిర్వహించి ఇతర అసోసియేషన్‌లకు ఆదర్శంగా నిలిచారు. ఏ దైవ కార్యక్రమం చేసినా పాస్టర్స్ కౌన్సిల్ మాత్రమే చేయగలదని చాలా కార్యక్రమాలతో నిరూపించారు. ఏలూరు నగరంలోని సేవకులంతా ఒకే అసోసియేషన్‌గా మాత్రమే ఉండాలన్నది తమ ఆశయమని, సేవకుల మధ్య బేధాభిప్రాయాలనేవి ఉండకూడదని, భవిష్యత్తులో నగరంలోని సేవకులంతా ఒకే తాటిమాద నిలబడి ఇతర జిల్లాలకు ఆదర్శంగా ఉంటామని వారు చెప్పారు. ఏదిఏమైనా ఏళ్ళ తరబడి పదవులు పట్టుకు వ్రేళ్ళాడేవారికి వీరి రాజీనామా గుణపాఠం అయ్యిందనే చెప్పాలి.

# పునీత రాయప్ప, చిన్నప్ప పండుగ

**తారాపేట**(ఒన్‌టౌన్ విజయవాడ) : సెయింట్ పీటర్స్ కెథెడ్రల్‌లో పునీత రాయప్ప(సెయింట్ పీటర్),పునీత చిన్నప్ప(సెయింట్ పాల్) ల పండుగను విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ లాము జయరాజు సారధ్యంలో సహాయ గురువులు ఫాదర్ రారాజు, ఫాదర్ కట్టా విజయ బాబులు ఘనంగా జరిపారు. విజయవాడ మేత్రాసన పీఠాధిపతి బిషప్ మల్లవరపు ప్రకాష్ దివ్యపూజా బలిలో లేఖనాల నుండి అపో॥కార్య. 12:1-11, ॥ తిమోతి 4:6-8 వరకు 17-18, మత్తయి 16:13-19 వరకు వచనాలను ఉదహరిస్తూ చిన్నపిల్లలకు సహితం అర్థమయ్యే విధంగా ఆది అపోస్తలుల గురించి సవివరంగా బోధించారు. వించిపేట, టేనర్‌పేట, భీమనవారిపేట, కెఎల్ రావు నగర్, మల్లికార్జున పేటల నుండి అధిక సంఖ్యలో కథోలిక్‌లు పాల్గొన్నారు.

# విశేష కృషి ఉంటేనే ప్రభుత్వోద్యోగంలో మంచి గుర్తింపు

**ఏలూరు** : ప్రభుత్వ ఉద్యోగంలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎంతో ప్రయాసపడాలని. అది అంత సులువైంది కాదని, ఎంతో క్రమశిక్షణతో, బాధ్యతతో పనిచేస్తే తప్ప గుర్తింపు లభించదని జిల్లా పౌరసంబంధాల అధికారి ఆర్వీఎస్ రామచంద్రరావు అన్నారు. జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో 28 ఏళ్ళకు పైగా సేవలందించి పదవీ విరమణ చేసిన ఆడియో విజువల్ సూపర్‌వైజర్ బి. పిచ్చయ్యను జూన్ 30వ తేది బుధవారం స్థానిక గాంధీ జ్ఞానమందిర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపీ ఆర్వో సిహెచ్ కె. దుర్గాప్రసాద్, ఎపీయుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు కె. మాణిక్యరావు, డీఆర్డీఏ మేనేజర్ పులి కుమారస్వామి పలువురు జర్నలిస్టులు పిచ్చయ్య సేవలను కొనియాడారు.




"సంవత్సరమును నీ దయా కిరీటము ధరింపజేసియున్నావు" కీర్తన 65:11

**జన్మదిన శుభాకాంక్షలు**



అనేక సంవత్సరాల ప్రార్థన ఫలితంగా దేవుడు దీవించి మాకనుగ్రహించిన ఏకైక కుమారుడు

చి॥ **కుసుమ సామ్యేల్ రత్నం**(జోయ్)

జూలై 28న మొదటి జన్మదినోత్సవం సందర్భంగా దేవునిని స్తుతిస్తున్నాము. దేవుని కృపనుబట్టి భవిష్యత్తులో మరిన్ని పుట్టిన రోజులు మా సామ్యేల్ జరుపుకోవాలని ప్రార్థిస్తూ ఆకాంక్షిస్తూ...

తండ్రి : పాస్టర్ కుసుమ రాజు
తల్లి : శ్రీమతి మేరీరత్నం
నానమ్మ : శ్రీమతి కుసుమ లక్ష్మీకాంతం
అమ్మమ్మ : శ్రీమతి రాపాక కాంతమ్మ
పెద్దమ్మ : శ్రీమతి కొట్టేటి బేబి
అక్క : కుమారి కొట్టేటి స్వరాజ్యం (B.Tech)





- ఆచార్య ఆరార్కేమూర్తి ఆరోగ్యం నిమిత్తం.
- పత్రికకు ఒక అత్యాధునిక ల్యాప్‌టాప్ అత్యవసరం ప్రార్థించండి.
- శ్రీకాకుళం జిల్లాలో గత వారంలో జరిగిన పోలీసు కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాల ఓదార్పు కొరకు, గాయాలపాలైనవారి సంపూర్ణ స్వస్థత కొరకు.
- విదేశాలలో ఉన్న మన తెలుగువారందరి క్షేమం కొరకు
- రేడియో, టి.వి., ఇంటర్నెట్, ప్రింట్ తదితర మీడియాద్వారా జరుగుచున్న సేవ నిమిత్తం.
- మన దేశంలోని అనేక రాష్ట్రాలలో హింసించబడుచున్న క్రైస్తవుల కొరకు.
- ప్రపంచంలోని అనేక దేశాలలో హింసను అనుభవిస్తున్న క్రైస్తవుల కొరకు.
- విద్య, వైద్యాలయాలు, హాస్టల్స్ ద్వారా జరుగుచున్న సేవాపరిచర్య నిమిత్తం.
- క్రైస్తవ నాయకులనేకులలో కొరవడిన విలువలు, ఐక్యత నిమిత్తం.
- రాష్ట్రంలోని విద్యార్థుల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఫీజ్ రీయంబర్స్‌మెంట్, స్కాలర్షిప్ పథకాలు సక్రమంగా అమలగునట్లు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన అందించుటకు కావలసిన జ్ఞానమును, నిబద్ధత, నిజాయితీలను, ఆర్థిక సమృద్ధిని దేవుడు వారికి దయచేయునట్లు.
- పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు జయముకల్గు నిమిత్తం.
- పేరనోయిడ్ స్క్రిజోఫినియా అపే మానసిన వ్యాధి నుండి బి.శ్రీనివాస్(యౌవనస్తుడు)కు విడుదల స్వస్థత కొరకు.
- సహో॥డి.జోషి (వెల్డర్&ఇవాంజలిస్ట్) కుమారుడు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి, సుమారు 3 నెలలు ఏలూరు ఆశ్రం ఆసుపత్రిలో కోమాలో ఉన్నారు. ఆయనగూర్చి చేసిన మనందరి ప్రార్థనలను దేవుడు ఆలకించి ఆయనను సజీవుల లెక్కల్లో చేర్చారు. ఇప్పుడు ఆయన ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యారు. దేవునికి కృతజ్ఞతగా జూలై 17వ తేది ఉదయం నర్సాపురం, ఎన్టీఆర్ కాలనీలోని తమ గృహం వద్ద స్తుతికూడిక ఏర్పాటు చేసి దేవునికి స్తుతి చెల్లించారు. ప్రార్థించి, సహకరించిన ప్రతి ఒక్కరికి కుటుంబమంతా కృతజ్ఞతలు తెలిపారు. ప్రార్థించిన 'క్రైస్తవ సమాజం' పాఠకులందరికీ పేరుపేరున వందనాలు తెలియజేశారు. దేవుడాయనకు సంపూర్ణ ఆరోగ్యం అనుగ్రహించునట్లు తమ ప్రార్థనల్లో జ్ఞాపకముంచుకోవాలని బ్రదర్ జోషి కోరారు.
- ప్రముఖ చిత్రకారుడు, ప॥గో॥జిల్లా పాలకొల్లు వాస్తవ్యులు డా॥ ఎం. ఉదయ్ కుమార్ సంపూర్ణ స్వస్థత కొరకు ప్రార్థించండి.
- నర్సాపురం గాంధీనగర్ వాస్తవ్యులు లంకా అమృతరావు గాల్‌బ్లాడర్ సమస్యతో బాధపడుతున్నారు. సంపూర్ణ ఆరోగ్యం కొరకు.
- నర్సాపురం మెరకగూడెం వాస్తవ్యులు, రైల్వే ఉద్యోగి సిహెచ్ మాథ్యూస్ (శ్రీనివాస్) తండ్రి చెల్లబోయిన వీరన్న రెండు కిడ్నీలు పాడయ్యాయి. అద్భుత స్వస్థత కొరకు.
- నర్సాపురం గాంధీనగర్-2 వాస్తవ్యులు సహో॥ జాకబ్ తల్లి కరుణమ్మ(95) జూలై 18వ తేది రాత్రి ప్రభువునందు నిద్రించారు. వారి కుటుంబ ఓదార్పు కొరకు.
- నర్సాపురం ఎన్టిఆర్‌కాలనీ వాస్తవ్యులు సహో॥ బసవేశ్వరరావు సతీమణి రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకుంటున్నారు. సంపూర్ణ స్వస్థత కొరకు

# ఏలూరు ఆర్సీయం డయాసిస్‌లో భారీ మార్పులు

## ఫెవికాల్ కుర్చీలను కదిపిన ఇన్‌ఛార్జి బిషప్ మల్లవరపు

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : రోమన్ క్యాథలిక్ డయాసిస్ కొన్నేళ్ళుగా ఫెవికాల్‌తో అతికినట్లుగా కుర్చీలకు అతుక్కుపోయి ఉన్నవారిని ఇన్‌ఛార్జి బిషప్ డా॥మల్లవరపు ప్రకాష్ బదిలీ చేసారు. మొన్నటి వరకు ఇన్‌ఛార్జి బిషప్ కదా బదిలీలు చేయరులే అనుకునే వారికి ఈ వ్యవహారం మింగుడు పడడంలేదు. గత ఏడాది ఆగష్టు నెలలో ఏలూరు పీఠాధిపతి బిషప్ జాన్ ములగడ మరణించాక ఇక్కడ ఎవరినీ నియమించకుండా ఇన్‌ఛార్జి బాధ్యతలను విజయవాడకు చెందిన డా॥ మల్లవరపు ప్రకాష్‌కు కట్టబెట్టారు. మునుపెన్నడూ జరగని రీతిలో వ్యవహారం జరిగిందని పలువురు భావిస్తున్నారు. ఎన్నో ఏళ్ళుగా కుర్చీలు పట్టుకొని వ్రేళ్ళాడేవారికి ఖంగు తిన్నట్లయ్యింది.



**పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలంలోని దైవసేవకులు, క్రైస్తవ విశ్వాసులు ఇక నుండి దైవజనులు వి. సామ్యేల్ గార్ని సంప్రదించి 'క్రైస్తవ సమాజం' చందాదారులుగా చేరవచ్చు. మీ ప్రకటనలు, ప్రార్థనాంశాలు, వార్తలు తతరమైనవన్నీ ఆయన ద్వారా పత్రిక ఆఫీసుకు పంపించవచ్చును. సంవత్సర చందా రూ.150/-, ప్రకటనలకు స్థలాన్నిబట్టి చెల్లింపులుంటాయి తప్ప వార్తలు గాని, ప్రార్థనాంశాలు గాని పూర్తి ఉచితంగా ప్రచురించబడతాయి. ఈ సదుపాయములన్నిటినీ ఆచంట పరిసర ప్రాంతీయులు సద్వినియోగపరచుకో గోరుచున్నాము. -సం.**


**పాస్టర్స్ & ఎల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - నర్సాపురం**

| | | |
|---|---|---|
| **మినిస్టర్ సిహెచ్ జాన్‌బాబు** | **పాస్టర్ యమ్. యెషయ** | **పాస్టర్ యస్.పాల్** |
| ప్రెసిడెంట్ | సెక్రటరీ | ట్రెజరర్ |

**సర్వసభ్య సమావేశము**

ది.02-08-2010 సోమవారం సాయంత్రం 4 గంటలకు టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన వాసా సామ్యేల్ గారి వీధిలో సంఘ సభ్యులు పాస్టర్ ఎ. సుగుణపాల్ గారి 'విశ్వాస సహిత ప్రార్థన మందిరం' నందు సర్వసభ్య సమావేశం మరియు సెక్రటరీ ఎన్నిక. గాన సభ్యులందరూ సమయమునకు తప్పక హాజరు కాగలరని కోరుచున్నాము.

1. **ఎజెండా : నూతన సెక్రటరీ ఎన్నిక**
**అర్హత : సంఘసభ్యులు మాత్రమే.**

**గమనిక :**

- పోటీ చేసే అభ్యర్థి అసోసియేషన్‌కు సంబంధించి ఎటువంటి బాకీలు ఉండకూడదు
- పోటీచేయదలచిన అభ్యర్థి ఇద్దరు సభ్యులచే బలపరచబడాలి
- నామినేషన్ రుసుము రూ.200/- ఎన్నిక తేదీ లోగా చెల్లించాలి

ఎలక్షన్ ఆఫీసర్స్ : 1. **డా॥ గోగులమండ సుగుణరావు,** చైర్మన్
2. **శ్రీ బొల్లవరపు విజయభాస్కరరావు,** లీగల్ అడ్వైజర్

ఇట్లు : **పాస్టర్ ఎస్. బాలస్వామి,** జా. సెక్రటరీ, సెల్ : 9989327537



**'క్రైస్తవ సమాజం'లో ప్రకటన రేట్లు**

| **Single Color** | | **Multi Color** | |
|---|---|---|---|
| Ear Pannel | 500/- | Ear Pannel | 1,000/- |
| Full Page | 5,000/- | Full Page | 12,000/- |
| Half Page | 2,500/- | Half Page | 6,000/- |
| Quater Page | 1,250/- | Quater Page | 3,000/- |
| Colmn. Cm. | 30/- | Colmn. Cm. | 70/- |
| 50% Extra on basic rate for Front Page Ads. | | 50% Extra on basic rate for Front Page Ads. | |
| 25% Extra on basic rate for Back Page Ads. | | 25% Extra on basic rate for Back Page Ads. | |

For more details contact our Area Co-ordinator (or)
Regd. office: **Christhava Samajam**,11-6-26/1
Gandhinagar-2, **Narsapur-534 275**, W. G. dt., A. P
Mobile: **9963069484,** E-mail: csamajam@gmail.com


# ప్రభువునందు నిద్రించిన మెర్సిభాయి



దివంగత రెవ. దుద్దే సుగుణరావు సోదరి, కనకాయలంక వాస్తవ్యులు కీ॥శే॥ దుద్దే జాన్, రూతమ్మ దంపతుల ఏకైక కుమార్తె ఏజర్ల మెర్సిభాయి(53) జూన్ 16వ తేదిన ప్రభువునందు నిద్రించారు. ఈమె ప॥గో॥జిల్లా గోపాలపురం మండలం పేద్రాల అనే గిరిజన గ్రామంలో 20 ఏళ్ళకు పైబడి అంగన్‌వాడి వర్కర్‌గా పనిచేస్తున్నారు. అయితే జూన్ 16వ తేది ఉదయం తన ఉద్యోగ విధులు నిర్వర్తించడానికి సిద్ధపడి బి.పి నిమిత్తం మాత్ర వేసుకునేందుకు ఉపక్రమించగా అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే మెర్సిభాయి కూలబడిపోయి తుది శ్వాస విడిచారు. ఈమెకు ఇద్దరు కుమార్తెలు మనుమరాళ్ళు, మనువడు ఉన్నారు.

భౌతికకాయాన్ని ఆమె పనిచేస్తున్న చోటనుండి కనకాయలంక తరలించి ఆమె తల్లి సమాధి ప్రక్కనే భూస్థాపన చేశారు. దుద్దే జాన్‌కు పదిమంది సంతానంలో మెర్సి ఒక్కరే కుమార్తె కావడం విశేషం. భర్త గత కొద్ది కాలం క్రితమే మరణించినప్పటికీ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ పిల్లలను పోషించుకుంటోంది. మెర్సిభాయి విడిచి వెళ్ళిన కుమార్తెలు, సోదరులు, బంధు మిత్రుల ఓదార్పు నిమిత్తం పాఠకులు ప్రార్థించ మనవి.

నేర్చుకోండి నేర్పించండి బైబిల్ నాలెడ్జ్ సాంగ్స్. లాగాన్ : www.jeevajalamulu.hpage.com

# వీధి బాలల భవితవ్యం ఈ చైల్డ్‌లైన్‌లో బంగారం

## జిల్లా అంతటా విస్తరించిన ఫాదర్ మోజెస్ సేవలు

ఉదయభాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం' ఏలూరు,ప॥గో॥జిల్లా

దిక్కుతోచని స్థితిలో కన్నవారు, అయిన వారు, కానరాని పరిస్థితుల్లో ఎక్కడ ఆశ్రయం పొందాలో కూడా తెలియని విపత్కర సమయంలో తిండికి,గుడ్డకు కరువై రైల్వే స్టేషన్‌లలోను, కాఫీ హోటళ్ళలోను బానిస జీవితం గడుపుతూ ఎందరో చిన్నారులు పసిమొగ్గ ప్రాయంలోనే మసిబారిపోతున్నారు. అలాంటివారికోసం నిరంతరం అన్వేషిస్తూ ఎవరో కన్న బిడ్డయినా తమ బిడ్డే అనుకొని వారిని ఆదరించి ఆప్యాయత అనురాగాలను పంచి ఆ చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తూ ఏలూరులోని చైల్డ్‌లైన్ నిర్వహకులు పలువురికి దర్శప్రాయులుగా నిలిచారు. ప్రతి నిత్యం నగరంలో ఏదో ఒక మూల నుండి అనాథ బాలలు చైల్డ్‌లైన్‌ని ఆశ్రయిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. తమ తల్లిదండ్రులెవరో తెలియకపోయినా వారి ఆప్యాయత అనురాగాలు ఎప్పుడూ పొందకపోయినా గాని అవన్నీ చైల్డ్ లైన్‌లో పుష్కలంగా లభిస్తాయి. కన్న బిడ్డలకంటే ఎక్కువగా చూసుకుంటూ మంచి ఆహారం, వస్త్రంతో బాటు ఉత్తమ విద్యను అందిస్తూ వారి పాత జీవితాలను మైమరిపించి, నూతన జన్మ చైల్డ్ లైన్ కల్పిస్తోంది. గత ఏడాది ఇక్కడి పిల్లలను సుమారు 40 మందిని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది సమాజంలో వారు మరింత రాణించాలనే ఉద్దేశ్యంతో ఎవరికి ఇష్టమైన చదువులలో వారిని చేర్పించడం విశేషం. 20 మంది విద్యార్థులను కృష్ణా జిల్లా గన్నవరంలో ఉన్న 'కేర్ అండ్ షేర్' హోమ్ కి, 19 మందికి




ప్రభుత్వ సంక్షేమ గృహాల్లోను వసతి కల్పించి చదువుకునే ఏర్పాట్లు చేశారు. అలాగే ఏలూరు సమీపంలో ఉన్న విజయరాయి గ్రామంలోని పెదపాడు సోషల్ వెల్ఫేర్ వసతి గృహంలో నలుగురిని, ఆర్సీయంకి చెందిన అమరోద్భవి ఇంగ్లీష్ మీడియంస్కూల్ నందు నలుగురు పిల్లలను చేర్పించారు. ఈ విద్యా సంవత్సరంలో 40 మంది చైల్డ్ లైన్ విద్యార్థినీ విద్యార్థులకు చదువుకునే వీలు కల్పించారు. సంస్థ డైరెక్టర్ ఫాదర్ మోజెస్ నిరంతరం శ్రమిస్తూ వీధి బాలలు లేని జిల్లాగా జిల్లాను తీర్చిదిద్దాలని ఎప్పటికప్పుడు సభలు సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. బడియీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలనే ఉద్దేశ్యంతో 'బడి బాట' కార్యక్రమం ద్వారా జిల్లా అంతటా సర్వే నిర్వహించి వందలాది మంది బడిబయట పిల్లలను బడిలో చేర్పించారు. జిల్లా కోఆర్డినేటర్ టిటిఎఫ్ రూజ్‌వెల్ట్, సిటీ కోఆర్డినేటర్ రాజేంద్ర సహకారంతో అనాథలైన ఎంతో మంది బాలబాలికలను అక్కున చేర్చుకొని వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నారు. పాఠకులంతా చైల్డ్ లైన్ నిమిత్తం, సిబ్బంది నిమిత్తం ప్రార్థించ మనవి.

డబ్ల్యు.యం.ఇ ఆస్తులపై దళారుల డేగ కన్ను.
కోట్లు విలువచేసే ఆస్తులను కాజేస్తున్న వైనం
ఇప్పటికే పలు జిల్లాల్లో దొడ్డిదారుల్లో ఆస్తుల స్వాధీనం.
అన్నం పెట్టిన చేతులకు అరదండాలు వేయించడానికి
వెనకాడని స్వార్థపరులు. క్రైస్తవ ఆస్తులపై కొరవడిన ప్రభుత్వ నిఘా
పరలోక ధనం కంటే ఇహలోక ధనాన్ని కూడబెట్టుకునే పనిలో
క్రైస్తవ నాయకులు. నేడు సేవ కంటే స్వార్థానికే పెరిగిన ప్రాధాన్యత.
మొన్న ఏలూరు... నిన్న రాజమండ్రి... నేడు పాలకొల్లు...
దశలవారిగా దేవుని ఆస్తులు కొల్లగొడుతున్న ప్రబుద్ధులు.
వివరాలు వచ్చే సంచికలో....
మీ వద్ద ఏదైనా సమాచారం ఉంటే వెంటనే మాకు తెలిజేయండి
సెల్ : 9963069484, 9440141712
ఈ మెయిల్ :
samajam@rediffmail.com
csamajam@gmail.com




## పాస్టర్లకు సూట్లు బహుకరించనున్న ఒబామా!?

ఒబామా. ఔను ఒబామాయేగా ఈ మధ్య కాస్త రంగు మారినట్టున్నాడు? దాందేముందిలే. అరే! మరి ఒబామా చేతిలో తెలుగు బైబిల్!? ఔను మన తెలుగు బైబిలే. వింతగా ఉందే అనుకుంటున్నారు కదూ. అవును ఒబామాను అచ్చుగుద్దినట్టు కనిపిస్తున్న ఈయనను చూసినవారెవరైనా మొదట ఇలా ఖంగు తినాల్సిందే! కాని ఈయన అమెరికా అధ్యక్షుడు ఒబామా కాదు. పేరు రెవరెండ్ కింగ్ స్టార్. విజయవాడకు చెందిన ఈ దైవ సేవకుణ్ణి అందరూ ముద్దుగా ఒబామా అని పిలుచు కుంటున్నారు. ఈయనగారు మాత్రం తక్కువ వాడేంకాదు. గత నెల 29న విజయ వాడలో ఓ సేవకుల సదస్సు ఏర్పాటు చేసి ఈ ఏడాది క్రిస్మస్‌లో దైవసేవకులకు 'సూట్' లు కుట్టించి బహుకరిస్తానని వాగ్దానం చేశాడు. ఆ వివరాలు 9వ పేజీలో మీరే చదవండి!



# హతసాక్షుల పిల్లలు అనాథలు కాదు

## రిచార్డ్ ఉర్మ్‌బ్రాండ్ నాకు స్ఫూర్తి అదే సిలువ స్ఫూర్తి

## అంతర్జాతీయ సేవకుల సదస్సులో డాక్టర్ పి.పి జోబ్

## ఘనంగా మైఖేల్ జోబ్ యూనివర్సిటీ ప్రారంభం

జాన్ జి.టి రాయ్, ప్రత్యేక ప్రతినిధి,'క్రైస్తవ సమాజం', రాజమండ్రి, తూ॥గో॥జిల్లా

**కోయంబత్తూరు:** ప్రభువు సేవలో హతసాక్షులైనవారి పిల్లలు అనాథలు కారని, వాళ్ళు తన పిల్లలేనని ప్రభువు కొరకు అనేక శ్రమలు సహించి తన కుమారులిద్దరూ హతసాక్షులైనా ధైర్యంగా, మరింత స్థిరంగా ప్రభువు కొరకు ముందుకు సాగిపోతున్న డా॥ పి.పి. జోబ్ అన్నారు. జూన్ 25 నుండి 27 వరకు కోయంబత్తూరులో ఘనంగా జరిగిన అంర్జాతీయ సేవకుల సదస్సు మరియు విద్యార్థుల గ్రాడ్యుయేషన్ పండుగల సందర్భంగా ఆయన మాట్లాడారు.

క్రీ॥శ 30 సం॥నుండి క్రైస్తవులపై హింస ప్రారంభమైంది. అయితే నవీన క్రైస్తవులు ఎదుర్కొంటున్న హింసను గూర్చి వెలుగులోకి తెచ్చిందీ ప్రపంచాన్ని అత్యధికంగా ప్రభావితం చేసింది యూదుడైన రుమేనియా సేవకుడు పాస్టర్ రిచార్డ్ వుర్మ్‌బ్రాండ్ ఆయన సహచర్యంలో అంతర్జాతీయంగా అనేక దేశాల్లో, ముఖ్యంగా క్రైస్తవ వ్యతిరేకత ఎక్కువగా ఉన్న దేశాల్లో ప్రభావవంతమైన పరిచర్య చేసిన వారిలో డా॥ పి.పి.జోబ్ ముఖ్యులు.

ఒరిస్సాలో ఆస్ట్రేలియన్ మిషనరీ గ్రాహం స్టెయిన్స్ తన కుమారులతో సహా హతసాక్షి కాకముందు డా॥ పి.పి జోబ్ వుర్మ్ బ్రాండ్‌తో కలసి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం సభలకు హాజరయ్యారు. గ్రాహం స్టెయిన్స్ హత్యకు వెనువెంటనే డా॥ జోబ్ ఇద్దరు కుమారులు డెహ్రాడూన్‌లో హతసాక్షులయ్యారు. వారసులను కోల్పోయిన డా॥ జోబ్ వుర్మ్‌బ్రాండ్ స్ఫూర్తితో భారత దేశంలో హతసాక్షులైన సేవకుల పిల్లలను అక్కున చేర్చుకొని వారు అనాథలుకారు తన పిల్లలే అంటూ ఆ బాలబాలికల కోసం తన శేషజీవితాన్ని సమర్పించారు. 500 మందికి పైగా భారత దేశపు నలుమూలల నుండి ఇటువంటి బిడ్డలు డా॥ జోబ్ పిల్లలుగా శ్రీమతి & డా॥ జోబ్ సేవలందుకుంటున్నారు.

డా॥ జోబ్ కుమారుని జ్ఞాపకార్థ నిర్మించిన 'మైఖేల్ జోబ్ యూనివర్శిటీ' ని ప్రపంచ దైవసేవకులందరి ప్రార్థనల నడుమ ప్రారంభించారు. క్రైస్తవుల హింసకు, సమర్పణకు, విజయానికి ప్రతిరూపమైన సిలువను యం.జె. యూనివర్సిటీ భవనంపై ప్రతిష్ఠించారు.




ఈ సదస్సుకు హాజరైన రెవ. రాజా బెన్హర్ రాయ్ మాట్లాడుతూ నీతి కొరకు, విశ్వాసం కొరకు హింసించబడుచున్న వారి కోసం ప్రయాసపడుతూ వారి శ్రమలో కొంత భాగాన్నైనా పంచుకోవడం

(మిగతా10లో)
























Publisher & Owner **Vepuri Sam Sudhakar,** Printer Ponnapalli Srinivasa Rao, Printed at Creative Services, D. No. 1-1-55/3, Upstairs, Opp SBI, Narsapur-534 275, W. G. Dt., A. P. Published at 11-6-26/1, Gandhi Nagar-2, Narsapur-534 275, W. G. Dt., A. P., Editor **Vepuri Sam Sudhakar (Cell : 9963069484)**

# ఆధ్యాత్మిక, సామాజిక సేవల్లో శరవేగంతో దూసుకుపోతున్న

## అన్నదాత, విద్యాదాత, ధర్మదాత మరియు అంతర్జాతీయ క్రైస్తవ నాయకులు గంటా సుమంత్ కుమార్




పశ్చిమగోదావరి జిల్లా ఏటూరులోని తంగెళ్ళమూడి వద్ద ది.01-06-2010 విబిఎస్ చివరి రోజున ముఖ్య అతిధిగా పాల్గొన్న గంటా సుమంత్ కుమార్ మాట్లాడుతూ పరమతండ్రికి పిల్లలంటే చాలా ఇష్టమని కాబట్టి పిల్లలంతా పరమతండ్రికి ఇష్టులుగా జీవించాలని ఆయన కోరారు. విబిఎస్ మరియు బైబిల్ ఓపెన్ ఎయిర్ మిషన్ డైరెక్టర్ పాస్టర్ వై. గ్రేస్ జాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సువార్తికులు గంటా సుమంత్ రావడం ఎంతో గొప్ప విషయమన్నారు. గంటా సుమంత్ కుమార్ దాదాపు 200 మంది బాలబాలికలకు బహుమతులుగా వాటర్ జగ్‌లు, టిఫిన్ బాక్సులు మరియు అనేక మందికి మంచి మంచి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మాజీ మేయర్ కారే బాబూరావు, విబిఎస్ ఏలూరు శాఖ డైరెక్టర్ శ్రీమతి వై. మేరి నీలాంజం పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణంలోని చినపేటలో 2008లో 'హోలీ ఫెయిత్ స్కూల్' 120 మంది పేద పిల్లలతో ప్రారంభించబడి 2010లో 260 మంది పిల్లలు ఈ స్కూల్ నందు పూర్తి ఉచిత విద్యను అభ్యసిస్తున్నారు. పూర్తి సౌకర్యాలతో కార్పోరేట్ స్థాయిలో ఈ స్కూల్ యాజమాన్యం విద్యను అందిస్తున్నది. ఈ స్కూల్‌ను స్థాపించినది సువార్తికులు గంటా సుమంత్ కుమార్ కాగా, దీనికి సంపూర్ణ సహకారమందిస్తున్నది ఇంగ్లాండు దేశానికి చెందిన ఇవాంజలిస్టులు పీటర్ మరియు డొన్నా దంపతులు. ఈ స్కూల్‌ను నడిపించడానికి సంవత్సరానికి 12లక్షలు ఖర్చవుతుందని, ప్రతి సంవత్సరం పుస్తకాలకు, నోటు పుస్తకాలకు, బ్యాగులకు, షూస్ మరియు యూనిఫారం తదితర సౌకర్యాలకు 4లక్షల రూపాయిలు ఖర్చవుతోందని ప్రధానోపాధ్యాయులు ఆండ్రూ విజయకుమార్ తెలిపారు. ది. 19-06-2010న భీమవరం శాసనసభ్యులు పి. అంజిబాబు చేతుల మీదుగా దాదాపు రూ.1,50,000 /- వ్యయంతో 140 మంది విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు విద్యా సామగ్రి అందజేసారు. ఈ సందర్భంలో భీమవరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గంటా సుమంత్ కుమార్ చేస్తున్న సేవలు చాలా గొప్పవని కొనియాడారు. భీమవరం మున్సిపల్ వైస్ చైర్మన్ జి.త్రినాథ్ మాట్లాడుతూ ఈ స్కూల్ కార్పొరేట్ స్థాయిలో ఉందని విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా సుందర్ కుమార్, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.



ది.22-06-2010న డిప్యూటీ ఇనెస్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వి.కరుణాకరరావు చేతులమీదుగా 110 మంది 'బడిబాట' ద్వారా హోలీ ఫెయిత్ స్కూల్‌లో చేరిన పేద విద్యార్థినీ విద్యార్థులకు లక్ష రూపాయిల వ్యయంతో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు మరియు విద్యా సామగ్రిని అందజేసారు. ఈ కార్యక్రమంలో గంటా సుమంత్ కుమార్, పశ్చిమగోదావరి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఆరేటి ప్రకాష్, దళిత నాయకులు ఎమ్ఎస్ఎన్ మూర్తి, రెవ. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం-తాడేరు రోడ్డులో నూతనంగా నిర్మించబోతున్న విశ్వాస సమాజ మందిరమనకు సంబంధించి ఆ సంఘ కాపరి పాస్టర్ కె. మార్టిన్ లూథర్ కు సువార్తికులు గంటా సుమంత్ కుమార్ ది. 24-06-2010న లక్ష 20వేల రూపాయిలు చెక్కును అందజేశారు.

పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా నిరాశ్రయులైన ఒక కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తం కుటుంబానికి 5వేల రూపాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకివీడు పెదపేట పెద్దలు మరియు క్రైస్తవులు, క్రైస్తవేతరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులోని కెఎస్ఆర్ తోట ప్రాంతంలో పాస్టర్ గ్రేస్ జాన్, శ్రీమతి వై. మేరీ నీలాంజనం ఆధ్వర్యంలో సువార్తికులు గంటా సుమంత్ కుమార్ ఆర్ఫెన్స్ ఆఫ్ చిల్డ్రన్ హోమ్ ను ది.26-06-2010న ప్రారంభించారు. ఈ హోమ్‌లో 30 మంది పేద బాలికలు ఆశ్రయం పొందుతున్నారు. దానికి గంటా సుమంత్ కుమార్ ఎంతో సహకరిస్తున్నారు. పిల్లలందరికీ ఉచితంగా పుస్తకాలు బ్యాగులు, విద్యా సామగ్రితోబాటు అన్ని వసతులు కల్పిస్తున్నారు సుమంత్. ఈ పిల్లల కొరకు ప్రతి నిత్యం ప్రార్థిద్దాం.



ది.29-06-2010న హోలీ ఫెయిత్ స్కూల్ నందు 260 మంది విద్యార్థినీ విద్యార్థులకు లక్ష రూపాయిల వ్యయంతో ఉచితంగా షూలు, సాక్సులు, పుస్తకాలు గంటా సుమంత్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆండ్రు విజయకుమార్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

మా గురించి, సేవ గురించి, సంక్షేమ కార్యక్రమాలను గూర్చి ప్రతి నిత్యం ప్రార్థించగలరని ఆశిస్తూ....

**ఇవాంజలిస్ట్ సుమంత్ కుమార్ గంటా**
**భీమవరం, ప॥గో॥జిల్లా**

